
విజయ మంగళమ్

(మధురభక్తి గీతములు)



కూర్పు :

పి. దుర్గారావు, ఎం. ఓ. ఎల్.

విజయ మంగళం

(మధుర భక్తి గీతములు)

భువిని దివిగ చేసి మమ్ము
పూర్ణ మానవులుగ దిద్దు!
విజయ మంగళమును గూర్చు
విశ్వజనులు మోదమంద!

కూర్పు :
పి. దుర్గారావు, యం. ఒ. యల్.

సమర్పణ:

అహర్నిశలూ

నా మదిలో మెదిలే

నీకే/



వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. శ్రీ. శే. పగిడిమర్రి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి,

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగాని కారు కాని భారత భాగవత రామాయణాది మహా గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. శ్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్ర ప్రేమతో వారు పెంచి పెద్దజేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారు వ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తి గేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గావించిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని,

ఇందలి గేయముల మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును,

విధేయుడు,

ప్రచురణ కర్త.

ఎన్నాళ్ళనుండియో

ఎన్నాళ్ళనుండియో నిన్నుఁ జూడాలని
కనులు కాయలుకాచెఁ గనిపించవేమయ్యా!
నాహృదయ కుసుమమును నమ్మి యర్పించితిని
నామీద దయలేదా, నన్నుఁ గావ రావా?

దుక్ఖాలెన్నెన్నో నూలిగా నేనల్లి
పూలు తెచ్చి నీకుఁ బూజ చేసితిని
నాభక్తి నచ్చదో, నన్నుఁ మెచ్చవెందుకో!
నామీద రావేల, నవరాగ సుధలు?

కోటిరేకలు విరియు కాంతి నెత్తమ్మివలె
నీ నవ్వుదివి మదిని నిలిపియుంచితిని।
శ్రీచరణములు మోపి పులకించి నీకరుణ
నన్నుఁ నీలా జేసుకొని నావ దరిజేర్చు,

ఏనాటి విరహమో, ఈప్రేమ యానవు।
జన్మ జన్మలనుండి జాలువారినది,
కోటి జన్మలగీతి, కోటి జన్మలవీణ
పాడుచూ మీటుచూ పయనించుచుంటి,

నీవనంతుడవయ్యా నిఖిల లోకములకు
చపల చంచలుడ నే జడుడ మూఢుడను
ఎన్ని జన్మలుగాని యెన్ని యుగములుగాని
నీ ధ్యానమును సలిపి నీపూజ సేతు,

నే విసుపు చెందను, నే కలతఁ బొందను,
ప్రియ దర్శనముకొఱకుఁ బ్రీతి వీక్షింతు,

మధురమైన నీదు రూపు

మధురమైన నీదురూపు మఱపురాదు ఎందుచేత,
నిలయమైన నాదు హృదిని నిలుచునేల నీదుమూర్తి।

లోకరీతి మఱచిపోతి లోకులనిల మఱచిపోతి
కానిపించు జగతిలీల కలగ నాకు గానిపించు,
నేనెవరినో తెలుపలేను నిజము నాకు స్మృతులులేవు
నీదు రూపు నాదుకనుల నిజమయిన సజీవమూర్తి।

చిత్రమందు నీదురూపు చిత్రమువలె నే దలచను
ఆత్మజనుని వలెనుదలచి యాత్మహోమ వినతిసేతు।
నిత్య జగతిపోకడలను నీరసముగ దలచుచుందు
వినగలించి దలచుటూహ నిజమయిన సువాస్తవంబు।

మూర్తియెదుట నిలిచి నీదు మోహనమ్మగు గానముంతో
విమలమైన గీతపాడి వీణమీట నటనసేతు,
మూర్తికదిలి నాట్యమాడు ముగ్ధలలిత యభినయమున
నా కదలిక లాగిపోవు నన్ను మూర్ఛ ముంచి వేయు।

కాంతులందు తొంగిజార కోటి దివ్యప్రకాశతోడ
నిర్మలమగు నీటియందు నీదుమూర్తి గానిపించు,
నీదురూపు నిజమదేమొ। నేను నిజము కాదదేమొ।
జలము అలలు కల్పితమగు ఛాయ నీదు వాస్తవంబు।

నాదురూపు నీదునీడ నడచుకదలు ప్రతిబింబము
నిన్నుఁ జూచి పులకరింతు, నిన్నుఁ దలచి మురిసిపోదు
నీవు నిజము నీడ నిజము నిజము నాకు కాంతిరేఖ,
నీడయందు నీడకలిసి నిలచినపుడె నాకు శాంతి।

అలిగి యఃలిగి పలుకలేవు !

అలిగి యేలిగి పలుకలేవు, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను తెలిపెదనిక,

ఆటుపోటు అలలవోలె ఆత్మవిభుడ, యని పిలిచితి
నా మాటలు వినగరావా, వినియుగూడ మరిదగునవా,
అందులకిటు మౌనముగను సుందరముగ తెలియజేతు
జలజపత్ర హిమబిందువు జారిపోవు కదలునటుల,

పెనుతుఫాను గాలివలెను ఫెళఫెళమని పిలిచితిగద,
దరికిరావా నాయతపులు దయగలుగదు వినియుగూడ
మూగివోలె పలుకులేక మూగసైగ జేసెదనిక
హృదయపవన వీధికలో ఊగి సుమము విరియునటుల,

భూమికంత మొండినటుల భూమి బ్రద్దలైనయటుల
పిడుగులదర గుండెలవియ పెద్దకేక వేసితిగద,
మాటమంతిలేని నీకు మధురముగను తెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు పాడినటుల,

అగ్నిపర్వతములు పగిలి యాకసమును దాకినటుల
వేదనతో పిక్కటిల్ల రోదనముల తెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ నిలిచెదనిక
మౌనిలోకరీతి నాడి మౌనముద్ర దాల్చినటుల,

నరసభక్తి భావతతను నిరసమేల స్వామి, నాకు
ఎదియొ నొక్క సుదినమందు నేకమగుదు విన్నదొంది
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట నిజము
అదియె మన వేమదియెవ్వు, అలుకభావ మేటికగునా,

యుగయుగముల నుండి

యుగయుగములనుండి నీదు పాట పాడుచుంటినిగద
యుగయుగములనుండి నీదు బాట వెదకుచుంటినిగద

నీతమిలి పాటపాడి వీధులన్ని దిరుగుచుంటి
మనిషిమనిషి ముఖములోని మఱల మఱల యరుగుచుంటి
నీదుజాడ గనినవారు నిఖిలమందు గానరారు
నీఆటగె తెగె విడుగను, స్వనములందు లయదప్పెను,

సాగి మన కలిసియున్న సరిత యెటుల వేఱులగును
కలిసియున్న మనకు నాడు గలిగెనెటుల వేఱుపాటు?
ప్రకృతియందు లేనివిధుల ప్రస్తుత మెటులంటె మనకు?
అంతులేని యీ వయనపు టంతమెప్పుడు జరుగనోకద,

ఒక్కటియయి యున్న మనకు మక్కువైన నేలమనకు
ఎంతకాల మెన్నినాళ్ల కీవియోగ విరహయాత్ర?
చీకటెల్ల లద్దుపిలిచె చిత్తరిలియు కోయిపోతి
మనము మఱల కలువమేమొ? మన మనసుల అతుకవేమొ,

నిమ్మతేర విమ్మటొంద నిర్మలమగు భక్తినిలిపి
పగలు రాత్రి క్షణము క్షణము పరవశమున నిలుచుచుంటి
నిదుర నీరములనువడలి నిరసించి పోతినయ్య
అభిరక్షణ మిడియె నన్ను నాదరించి దీవెనిమ్మ,

పర్వతముల పాదయుగుల ధరణితేర కెటులనుందు?
భువని మొలుచు పూలమొక్క పూవుపూచు తెటులనుందు?
కలుషేష్మంటలి-వర్షధార కురియునట్లు నీవు
కరుణగలిగి దీనుని నను కనికరింతు వొక్కనాడు,

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. శ్రీ. శే. పగిడిమర్తి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆ గ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహితవృత్తిచే జీవించిరి,

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగాని కారు కాని భారత భాగవత రామాయణాది మహా గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. స్త్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్ర ప్రేమతో వారు పెంచి పెద్దజేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనివెళ్ళి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తి గేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గావించిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని,

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును,

విధేయుడు,

ప్రచురణ కర్త.

నాదు హృదిని భ్రమణమాయెం

నాదుహృదిని భ్రమణమాయె, నామనసున భ్రాంతిగలిగె,
ఏదిజరిగెనో నాదుమదిని ఇదియిదియని తెలుపలేను.

నిన్నుచేర కాంక్షచేసి నిర్మలముగ మనసువిలువ
ఎట్టివింత నామనసున విరిబూవగ వలపుదరదు
చిత్రముగను లోకమంత శిల్పమువలె గానిపించు
కానరాదు ఉన్నదంత కానిపించు లేనిదేదొ,

నింగినీలి యాకసమున నిలువదృష్టి నిన్నుజూడ
నీలిమేఘ పటలియందు నీదురూపు జూపుచుండు
నేను తనువుకలిసి నిలిచి సఖిమంత నడుపలేదు
లోకమంత నన్నుజూచి లోలతనుచు పరిహసించు,

మావికొమ్మనుండి వచ్చు మధురగీతికలను వినుచు
నీదు మురళిస్వనములనుచు నిలిచి వేచికలర విందు
అటులనేను పరవసించి యాస్వనముల వినుచునుండ
పిచ్చిపట్టె ననుచు జనులు వచ్చి చుట్టు మూగుచుండ్రు,
స్థావరములు జంగమములు జగతినుండు సర్వములను
నీదు రూపములకువోలె నిలుచునేల నాదుకనుల?
ఎట్టిశబ్ద మేస్వనములు ఎచటవినిన నాదుచెవుల
మధురమురళి స్వనములవలె మదికిదోచు నేందుచేత?

నిజము నాకు మతి భ్రమించె నీకొరకయి యీ చపలము
నామనసున నిజము నీవు పరజ్యోతిగ వెలసితివిటు
చిత్రమువలె నతికితివు శిలవలె నిలిచితివు
నీలా నేను గలియువరకు నిరసింతు చపలతనయి,

నా తెనుగున వ్రాయుచుంటి!

నా తెనుగున వ్రాయుచుంటి, నా మనసును దెలుపుచుంటి,
నేను పొందు ననుభవముల నీకు లేఖ వ్రాయుచుంటి,

కోటికోటి లోకములిల కోర్కెలెన్నొ సంబరములు
జగమునందు జీవులెన్నొ జడములెన్నొ లోకమందు
ఎన్నొపనులు నీకు నేను నున్నితముగ నొప్పుకుందు
ఎన్ని లేఖలని గనియెదవు, ఎన్ని వినతులను వినియెదు,

కోటికోటి ప్రజలు నిన్ను గోరి పూజ చేయుచుంద్రు
వేనవేల వినతుల నిను వేడనలను జుట్టుముట్టి
బంధనముల ప్రేమముడులఁ బరగ నిన్నుఁ గదలనీరు
ఇటుల నెంతమందిచేతఁ నిడుముల బడుచుంటివొగద,

అరనిమసము శాంతిలేదు ఔను నాకు విది తెలియును
మౌనమూనవెపుడు నీదు మది యెప్పుడును బరువులెత్తు,
ఎచటనేది తీర్పవలెనొ, ఎచట నేది గూర్పవలెనొ,
నటనసూత్రధారి నీవు, నడిపెదవిటు లోకములను,

కల్పనలను నేర్పుగూర్చి కథలనెన్నొ యల్లితిగద
మర్మమంత కథల నాదు మనసులోని మర్మముగద
అసలుకథను జూపవెపుడు ఆశయేమొ బదులెలాని
తెరను మూసియుంచు వెపుడు, తీయవుగద యెన్నటికిని,

మాతపితవు, మనిషి నేను మరులుకొనుచు తిరుగుచుంటి
మందొ మాకొ పెట్టితివు మఱపుకొంటి నీవు స్వామి
నీ ప్రేమలు నన్ను దడిపె, నీ దలపులు నన్నుఁగలచె
నా తలపులు నంతమవగ నన్ను నీలొ గలుపుకొనుము,

ఈ విషాద గీతికలిక

ఈ విషాద గీతికలిక నెన్నిమార్లు పాడనుప్రభూ!
పాడిపాడి విసువుబుట్టె పాటవినగ విసువులేద?

జగతియందు నణువణువున జరుగుమార్పు లెల్లపుడును
ప్రాతక్రొత్త మార్పులంది పరువులెత్తు ప్రతిక్షణమును
నానలిపిన పాపమేమొ! నాలొ మార్పు దేవెన్నడును
ఎంతకాల మిట్లు లొగులుచు చింతజేసి యుదనతేతు?

కొమ్మలన్ని చిగురుదొడుగు గుబురుగ పూలెన్నొపూయు
విరులు మధువు లొలుకుచుండు విరివిగ పుప్పొడుల రాల్పు
నా మనసున విరులులేవు నవ్యకాంతి ప్రభలులేవు
నేలగూలు మ్రానివలెను నేమగలను జడునివోలె

నల్లరాళ్ళ గిరులదొరలు నలిగి విలిగి ప్రక్కలగును
ముద్దులొలుక మనవుబారి ముసలివోలె మార్పుజెందు
నల్లరాళ్ళ మార్పుజెందు నాలొసుంత మార్పురాదు
భూమిలోని లోహమువలె పుడమిపైని నేనుగలను

మార్పునొందు నదులు గిరులు మారు సకల కాననములు
లంకలెన్నొ నీటబుట్టు లంకలెన్నొ నీటమునుగు
సాగరమున దరులుమారు నరిగ క్రొత్త ద్వీపములతొ
అటుల మార్పుజెందనేమొ! యిటుల గడిచిపోదునేమొ!

చేతనములు జడములు విల ప్రాతక్రొత్త మార్పులేల?
జగతిగొడవలేలనాకు! జడుడనైతి విమవరించి
ఈ విషాద విరహగీతి వింక(బాడలేను స్వామి!
నన్ను లీలా గలుపుకొనుము నన్ను(గ్రొత్తవాని(జేయి

[illegible] య

ఇంతియేన నా వినతులు ?

ఇంతియేన నా వినతులు? అంతియేన నీ మౌనము?
ఇదియువింతె, అదియునంతె, యెన్నటికిది యంతమగునో,

చింతలన్ని యొదిలి నీదు చింతలందు మునిగిపోతి,
పగలు వెనుక రాత్రి జరుగు వరుస రాత్రి వెనుక పగలు,
ఇటుల గడచిపోవుచుండె నెన్నొ వర్షములు గడచెను
చింతమాన నెందుచేత? పంతమాన్ప నెందుచేత?

పగలు రాత్రి యొక్క రీతిఁ జరుగ దలతునేల యిటుల?
రాత్రి పగలు నీదు చింత రతిమునుగుట వలననేమొ?
పగలురాత్రి యిటులగడువ వరగమిగుల ననుయమెపుడు?
నీదు కత్తిఁ బ్రొద్దుగ్రుంకు నీదు కత్తిఁ దెల్లవారు

కానరాదెపు డురయమెందు? వర్షమెప్పుడు వికసమొందు?
రెండుమాట లెందుతెరలు జగతిలిందు తెనమరసెమొ?
అన్ని మఱచిపోతి స్వామి అంత చిత్త భ్రమదమాయె
నన్ను నేనె మఱచిపోతి నిన్ను గోరి యాటలయితిని

బ్రమక్కపోయె దేహమంత చూర్ణమాయె నాదుమనసు
నిన్నుగొందు వేదనలతో నిన్ని వేళలు దెచ్చుకొంటి
ఏలయింత కానరావు? ఇంకనేల ముందువెనుక,
నాతునమున నీకనేమి కలుపుగలదొ తెలుపరాద?

మానవు మాధవారనంచు మదిని భ్రమలు గలవాయేమొ
కాటమూర్తి నటులనంచు భ్రాంతినీకు గలిగెనేమొ
భజనలు చేయుదాను నీవిటు మది దలపదగున?
ఇంత దూర మొచ్చితిగద యింక నిన్ను తేరెదనుమ.

చిన్నతనము నుండి నేను

చిన్నతనమునుండి నేను చెలగి దాస్యవృత్తినుంటి
దాసుగ నను నుంచవయ్య దయదలచకు నుంతయైన

మందిరమును నూడ్చునున్న నునునులొంగ శుద్ధిచేతు
పంచపాత్ర యుద్ధరిణుల సంకిలమును దొలగచేతు
తరగి కోటిసూర్యప్రభల కౌస్తుభమును దుదువతాల
పాదుకలను దుడుపుమన్న భక్తిమీర దుడుతునెపుడు।

ఆలయమును దుడుపుచున్న యరవిమునములోన దుడుతు
తిరుమణి తిరుచూర్ణములతో సుందరముగ నలరచేతు
మణులు తాపు స్వర్ణరత్న మణికిరీటమును స్పృశించ
విరిచెమటలు వారునటుల విరుల చామరము విసరెద।

భోగపాత్రలన్ని ద్రోమి పూర్ణకుంభముల నమర్చి
అర్చకులకు వినయుడనయి యన్ని పనులు చేయువాడ
మధురస ఘృత మిశ్రభక్ష్య సుహితస్థాలి జాడతాల
పాదపాద్య వలిలములను వరుగులెత్తి యందచేతు।

మల్లె జాజి చంపకముల మాలగ్రుచ్చి దెచ్చివేతు
దేవతులసి బిల్వదళము దెచ్చిభక్తి మ్రొక్కియిడుదు
మహిమచిందు వైజయంతి మాలమెడను వేయజాల
విరిపుష్పలను వినరి భక్తి విహ్వలుడనయి యుంతగలను

దాస్యభక్తు డగుదుస్వామి దాస్యవృత్తి దెలియు నాకు
దామతనయ సేవచేతు దయదలచకు నాజ్ఞలిమ్ము
నాదు మనము తెల్లదనము నవనవలవి దెలియునీకు
తయనుదలధి కరుణానిధికి దాసులందు దాసుగ నను

అరచి యరచి పలుకలేను!

అరచి యరచి పలుకలేను, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను తెలిపెదవిక,

అటుపోటు అలలవోలె ఆత్మవిభుడ, యని పిలిచిన
నా మాటలు వినగరావా, వినియుగూడ మరచెదవా,
అందుకేను మౌనముగను సుందరముగ తెలియజేతు
జలజపత్ర హిమబిందువు జారిపోలను కదలనటుల,

పెనుతుఫాను గాలివలెను ఫెళఫెళమని పిలిచితిగద,
దరికిరావా నాయఱపులు దయగలుగదు వినియుగూడ
మూగవోలె పలుకలేక మూగసైగ జేసెదనిక
ఉదయపవన వీచికలతొ ఊగి సుమము పిలుచునటుల,

భూమికంప మొందినటుల భూమి బ్రద్దలైనయటుల
పెదవులదర గుండెలవియ పెద్దకేక వేసితిగద,
మాటమంతిలేని నీకు మధురముగను తెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు నాదినటుల,

అగ్నిపర్వతములు పగిలి యాకసమును దాకినటుల
వేదనతో వికారమయి రోదనముల తెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ తెలిపెదనిక
మౌని లోకరీతి నాదిలి మౌనముద్ర దాల్చినటుల,

నరనరక్తి భావభరము విరసమేల స్వామి, నాకై
ఎడయు నాక సుదినమందు నేకమగుదు విన్నవింతి
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట నిజము
అదియెమన వేమదియెను, అలుకభావ మేటికగునా,

- [illegible]

ఓరిమి బహు దూరమేగె

ఓరిమి బహుదూరమేగె ఓపిక యికలేదు నాకు
చంచలమయిపోయె మనసు చలిత కడలి తరగలవలె

గిరిశిఖరమునుండి దూకు ఝరణివలెను దూకుచుంటి
చెదిరిపోదు శిలనుదాకి చెలగి వేయిధారలవగ
నిలువలేనుమరి నను నిలువకు నిలుమనుచిక తిరిగిచూచి
విభునికొరకు నేగుచుంటి వేయివేల కణములవగ

ఆకసమున మేఘమువలె నడుగుచుంటి పరువులెత్తి
స్థిరములేక నేగుచుంటి చివరకు నిక నేమగుదునొ,
ఆగుమనుచు నాపకు నను ఆగనింక క్షణమునిలిచి
తిరిగితిరిగి నేలవ్రాలి యణగిపోదు కరిగిపోదు

ఉల్కవలెను రాలుచుంటి నుర్విపైని నింగినుండి
అస్థిరతను గోలుపోయి యసలు మాయమైన యటుల
పతనమగుదునని యిక నను భయముపెట్టి పలుకబోకు
పతనమగునె నాగమనము పనులులేవు లోకమందు

నాదుదారి నేనడచెద నను నిలుపకు సద్దునిలిచి
సందియముల వలదునాదు కందినదిటు నాదుగీత
నావిరహము, నావలపులు నాదుబాధ యెటుల దెలియు?
మౌనివాయె నీవుగుహల మాటలేని మూగివాయె

ఆత్మకనుచు హితవుచెప్ప యరసిబాధ సేయబోకు
కరుణగాథ ఆదినాదు కరుగవేమి సుంతయైన
చంచలమయి నుడులు తిరిగి చలితకడలి తరగలవలె
మనసయినది వేదనలతొ మరి నీవిక లొమ్మువాయె

భవసముద్ర మీదలేను!

భవసముద్ర మీదలేను భువనబంధ మొదలలేను
భవములోని పాశము నను పట్టియిటుల బంధిచేసె

మనిషి నడచు బాటయందు మర్మముగను పయనమైతి
అడుగడుగున దుఃఖనీడ లరుగుదెంచి చుట్టివేయు
సుఖము దూరముగను నిల్చి సున్నితముగ సైగచేయు
దరికిజేర దూరమేగి జరిగి నన్ను చింతబెట్టు

నడుచుచేయు యాత్రయందు నడిచినడిచి వెనుకబడితి
అలవిగాని యాతనలతో యాత్ర ముగియదెందుచేత?
గుడులు గోపురములు అవిగో గోచరించి మురియజేయు
అంతలోనె చిత్రరీతి నగుపడకెటో మాయమగును

జీవి నడచు మార్గమందు చీకటిపడువరకు జ్యోతి
వెలుగుకిరణ మందుకొనగ నినుగురించి పయనమైతి
శాంత పర్ణ కుటీ యది యదె చల్లగ నదిగోచరించు
నడచుచున్నకొలది జరిగి నను దూరము చేయుచుండు.

నీటిలోని చేపవలెను నిలువక నెట యీదులాడి
చేతులవిసెగాని దరికి చేరలేక విఫలుడైతి
అవలిదరి యగపడునదె ఆత్మనిధుడు గనపడునదె
దరికి చేరుచున్నకొలది దరులు జరిగి దూరమగును

ఇటుల యాత్ర లెందుకేల? యీ ప్రయాణ లెందుకిటుల?
నరుడు పొందు వాతలవిల నరుడు భ్రమయుచెందు కిటుల?
నరుని బిచ్చివానిజేసి నటుడు నలుపులీల యేమొ?
ఈలీలల యంతుమాపి విలయమొసగి కరుణగావు.

మంగళమ్

ఒకటి మనసు నూహజేసి

ఒకటి మనసు నూహజేసి ఒకటిచేతు నెందుకిటుల।
దారినొకటి నడువదలచి దారి వేఱు నడతునేల।

రాత్రి నిదురబోవువేళ రహినిమీర నిటుల దలతు
చీకటుండ నిదురలేచి క్రమముగను విధులదీర్చి
సంధ్యలోనె సరమలమతి జపముసేయ మదిదలంతు
నిశ్చయమది యెటులబోయె నిర్ణయమది జరుగదాయె।

స్నానమాచరించి వేగ జపముసేయ గూడుచుండ
మాల నేను త్రిప్పుచుండ మనసుయేవొ కలలుగనును
మాల చేతఁ దిరుగుచుండు మంత్రమేదొ చదువుచుండు
మనసుమాత్ర మెటకొనేగి మలుపులందు దిరుగుచుండు।

పూలుదెచ్చి మాలగ్రుచ్చి పూజసేయ మదినిదలతు
పూలమాల గ్రుచ్చ నాకు పూనికేవి తీరికేది?
మనసు తలపు నిజముకాదు, మాల గ్రుచ్చుటలు జరుగదు
మాల శేపు గ్రుత్తునంచు మదిని దృష్టి తెందుచుండు।

సంధ్యవేళ గుడికి వెడలి స్వామిదర్శనమును చేయ
కోవెలందు భక్తజనుల గూడియుండగను దలంతు
దేవళమున కేగనైతి, దేవునిగని గొలువనైతి
ఎటులమారె పగటితలపు, ఇంతలోనె యెంతమార్పు।

ఆదితప్పువాడ నేను అందువలన యిటుల నీవు
యాతనలను కలచి నన్ను నాపదలను ముంచితివు
నీవు నన్ను త్రోవకునికి నిజమదేమొ తెలిసికొంటి
మానవుడను స్వామి। నన్ను మన్ననలను దయదలపుము।

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. శ్రీ, శే. పగిడిముత్తి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి,

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికారు. కాని భారత భాగవత రామాయణాది ఐహా గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. త్రిం పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్రప్రేమతో వారు పెంచి పెద్దచేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తిగేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గావించిన మధురప్రలాపములను, సుగంధవచనకుసుమములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని,

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును,

విధేయుడు,

ప్రచురణ కర్త.

ఇంక నేల నీకు నాకు?

ఇంక నేల నీకు నాకు యీ జగడము రేపు మాపు?
ఇపుడె తేల్చివేసి చెపుమ। యేదో యొకటి నిర్ణయముగ।

నిన్ను నమ్మి నీకొఱకయి నిర్ధనముల కేగుదెంచి
బంధు మిత్ర జనులనాదిలి పరగదూర మొచ్చితినిటు
ఎవరులేరు। వనపథములు। ఇంకనైన గనపడు ప్రభు।
నమ్మువారి నావ్యచేయ నవ్వులాటు కాద నీకు?

జగతి సర్వసుఖము లొదలి జాగృతినయి మాయ దెలిసి
సర్వబంధములను ద్రుంచి వరగున నిటు వచ్చితేను
దివానిశీధి। నిదురమాని నీకొఱకయి మేలుకొంటి
మోసగింపనేల స్వామి? మొఱలు నాదు వినగరాన?

కలవటంచు లేవటంచు కలగిజనులు బలుకుచుంద్రు
కలవొ। లేవొ। నీకయి యీ కలతబొందె నా హృదయము.
కలవటంచు తలపుతోనె కలగియుంటి దీమతనయి
ఉన్న నొక్కసారి వచ్చి నన్ను గనబడుచుపోవ?

భక్తజనుల పెతలనంద లరగ వంతసింతువేల?
నాకుమాత్ర మిది గనుగొన నవ్వులాటు గోచరించు।
నీకుమాత్ర మిద్ది తగున? నీదు మోము చిన్నబోద?
నా కొఱకు కాదుస్వామి। నీకొఱకయి నమ్మత్రోవు।

అంతకోట్లు యెన్నొ నీదు నాట్లలందు మెలగుచుండు
జీవకోటియంత నీదు భావములను ననుసరించు
వేరు జూడ పరమణువును నిన్ను గోరు భక్తుడగర।
నాదు కోర్కె మతహరించి నన్ను జేస్పు సత్యమందు।

ఎంతదూర మీ పయనము ?

ఎంతదూర మీపయనము, ఎంతకాల మీ ప్రణయము,
వెలిగి హర్ష లోకములతో అలరిసేదు కెన్నినాళ్లు,

పూవుపూచి రేకవిరిసి పులకరించు నాడుమదిని
తావిరూపు నన్ను జేరి తనువు పరిమళింతు వేళ,
క్షణము నిలచి తనువులరలిపి కలగి వేగ జనెదవేల,
తాపమునను వాడిరాలి తనువు ధూళి గలుపుచుండు।

నింగివీధి మేఘమువలె నిలిచి తిరుగు నా ప్రియుడన
హృదయవీధి మెఱపు మెఱసి నదయహృదయు దరహాసవిత
తనులు దెఱచి జూచుసరికి తనువురుగయి దాగెదవేటా
కంటినీటి లోకములను గరిగి భూమి దడుపుచుండు

కురమిదూపుదాల్చి నేను పులకరించి జూచుసరికి
నీలమేఘ శ్యామళవమై నింగి నాట్యమాడెదుగద
దాపుజేరి సేదదీర్చి దయనుతలవ వెందుబోత,
మాతమంతి వలపుతోని సుగధి ప్రణయ మెందులకిత,

వనముదాటి గిరులదాటి శూన్యమునకు బోవు నాదు
నీలరూపు దాల్చినన్ను నీతవెందుకోత స్వామి,
దరికాచి యుద్ధునిలిచి దయనుదలచ వేరములకిటు,
ఎందుకిటుల నెంతదూర మీ పయనము నేను నీవు,

తప్పు నేను దెలిసికొంటి తగువులేదు నీకు నాకు
నీవు నేను నేను నేను అనుకొనుటయె నాదు తప్పు
అగ్గుచుండు మనసు నిన్ను నాకులయెట జూడదగుచ,
నందియందు మున్న నిన్ను కంటితోర జూడదగున,
చేతులెత్తి మ్రొక్కుచుంటి స్వీకరింపు కరములారి।

సారహీనమైన జగతి !

సారహీనమైన జగతి నరకముగను బ్రదుకలేను
తగవులేని జీవిలేదు, తలచిచూడ లోకమందు

ఒకరి జోలి తగవులేక నానరగ తృణములను మేయు
లేడిఁ జూచి వేటగాడు వాడిబాణమేసి గూల్చ
మృగము గాఢ వేదనంతొ మృతినిజెందు ననువులాడి
విషకలుషిత ఘటనలివి విస్మయమగు నాకుఁజూడ

నరుని జోలిమాలిలేక నదుల జలల ఈదులాడు
మత్స్యములను చంపబూని మనిషి గాలమేసి బట్టు
విడిచి నీరు మీనములిల విరహిణివలె తల్లడిల్లు
కరుణహీనమైన నరుని కార్యమేమి మెచ్చలేను.

నింగి నెగిరి తరులబ్రాలు రంగురంగు పక్షులగని
పెంచి నరుడు పలుమరిన్ని సంచరింప నేలగూల్చు
కోడు పెంటి పక్షులందు కోసగ నాకలి నేలగూలు
కఠినమైన కసాయితనపు కర్మ మనిషి కల్పె నెటుల?

బుద్ధిలేని జీవరాశి ప్రాప్తికథ లటుండనిమ్ము
వికసిత వరజ్యోతులున్న విమలజీవు లిటుల యేల?
తనకు కాదు నొరుల తినగజేయవలయు నరుడు
తిని తిరుగుటకాదు — జ్ఞాన తీరములకు జేరవలయు.

నీతియేమొ యిలను? దైవనీతియేమొ బోధపడదు
తెలియని లిపి భాషంవలె తేటపడదు నామనసుకు
అసలు జ్ఞానహీనుడనంటి అరయలేను నిజవిషయము
చూడలేక నంటిసామి, జూచు నిజము నిజము కాదొ.

ఆటలాడు బొమ్మవలెను !

ఆటలాడు బొమ్మవలెను ఆడలేను స్వామి నేను
మమత నిచ్చి మనసు నిచ్చి మనిషినేల జేసితివిటు;

అఖిలమైన విశ్వమంత అందచందమంద్రు బుధులు
ఆ పలుకుల విశ్వసింతు పలుపిగాదు నాకుఁజూడ
లోకమంత వేదనలతో వికలమయి క్రుళ్లింపగాంచి
జగతి వేదనలను గాంచి విగత మొందె నాదు వ్యథలు;

అందమైన పృథివిరూపు సుందరమని పలుకుచుంద్రు
అట్టిదాని చెదిరియొగ్గి యరసిజూడ వికృతమగును
మృత్యుభయము నిత్యమిలను సత్యముగను గాంచుచుంటి
సృష్టివికృతమును గాంచి చేష్ట నాదు మఱచిపోతి

విశ్వమంత సత్యమంచు విబుధు పలుకుచుండ వింటి
నారిపలుకు విశ్వసింప వలనుపడదు సత్యమంచు
సత్యరహిత జగతియందు సారమంత జూచుచుంటి
విలవిలమను జగతిగాంచి విలయమొందె నాదుప్రేక్ష

మాటపలుకులేని తరువు మధురజన్మ నెత్తనైతి
చలనరహిత శిలవ వలెను శిలనయీనది యుండనైతి
బుద్ధివివేకములులేని పొనగఁ బశువుగాకపోతి
నరునిజన్మ మెత్తిజగతి కరుణగనగ వలసివచ్చె

మరలజన్మ మెత్తజేసి మానవునిగ జేయకు నను
శిలను జేయ లేద నన్ను చెట్టుగాను పశువునిమ్ము
అరయ సుఖములిమ్మనుచును అర్థయింపలేను స్వామి
శోకదృశ్యముల నీజగతి జూడజాల పరమపురుష

వరము లడిగి వ్యధనుజేయు

వరములడిగి వ్యధనుజేయ। వాంఛలడిగి క్రుంగదీయ,
విలపకుంత నన్ను ధరను నీలబాదిచేసి గలుపు।

అంబరమున తారవోలె వెలుగుకోర్కె లేదు స్వామి।
చుక్కలందు చంద్రునివలె తొక్క నాకు శక్తి లేదు।
దివ్యకిరణ మండలమున దీప్తనవగ శక్తి లేదు।
నన్నుధరణి జన్మనీక నాదు రూపు మాపివేయి।

వరము లిత్తు వేమొ నీవు వరముల మఱి నేనుగుదును?
మత్తువగుదు మత్సరమున మదముజెంది వ్యవహరింతు।
కన్నుమిన్ను గానకుంత కఠినమనసు నయ్యెదనిక।
మొదటికొత్తు భ్రష్టుడనయి మోముట్రాల జనులునవ్వ।

లోకనాథ। తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంటి సుఖములంటి కూర్మిమోద మందలేదె
నేను సుఖము లందగలనా? నీవరముల జీవనంది?
వరములేల విశ్వభర్త। వచనమిమ్ము కరుణఁబ్రోవ

కనుట వినుట కాదు స్వామి। గలిగినమది యనుభవములు
పొందుచుంటి కావున నిటు కోరుచుంటి యెదురునిలిచి
వరములొద్దు। కోర్కెలొద్దు వరునలెన్నొ కలుపటోకు
నీవెనాకు వరసనావి నీవెనాకు దిక్కుమొక్కు

వాళనుకవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంటి
పంచభూతములను గలువ వరగ నాకు జన్మనీకు
నాదునాత్మ వినుల సుమము నవవిధులుగ స్వీకరింపు

జగతియందు నిలుపనేల ?

జగతియందు నిలుపనేల? జగతి రతుని జేయనేల?
జడుడవయితి వేమని నను జాలిదలపనేల స్వామి?

చంద్రకాంతి సుధలనిండి చిందువగను నను సృజించి
చిగురుటాకు తీవెనుండి తివిరి భూమి ద్రోతువేల?
పుడమి ధూళిలోన గలిసి మగ్గియైన బ్రతుకు జూచి
కలుషమైతి వేమని నను కరుణలేక దూరదగునె?

నవ వసంత శోభలోన నవ్యకాంతి నింపనేల?
చిగురు లిచ్చి పూవు లిచ్చి సిరివలె నను చేయనేల?
మాలల కిడి కరముకోసి మనసునంత గాయపరచి
మోడువైతి వేమని నను మోసగింపనేల స్వామి?

నవ వసంత మధురవేళ నవ్య శుభద స్వరము లిచ్చి
'కుహూ కుహూ' యని నీ పదముల కొంక భజియింపజేసి
మాటల కంఠ మపహరించి మౌన ముద్రవేసి నన్ను
మూగవైతి వేమనుచును మూర్ఖు జేయనేల స్వామి?

ఉదయ సంధ్యకాంతి నిచ్చి యునక్షత్రమగు సిరుల నిచ్చి
విశ్వమంత క్రొత్తకాంతి వెల్లివిరియ నటులజేసి
కాంతిరేఖ లపహరించి కాఱునలుపు రూపుజేసి
చీకటైతి వేమని యిటు చీటిపోటి మాటలేల?

నీ పదముల నాశ్రయించి నిన్ను నమ్మి భక్తజనుడ
నేను బొందు పరిహాసితము నీదె యనుచు నే దలచెద.
భక్తుల కిల నెతల నిచ్చి పరిహసింపు స్వామివంచు
లోకమంత చాటి నీకు లోకనింద గలుగజేతు.

పాట పాడి దెలుపుచుంటి

పాట పాడి దెలుపుచుంటి పదము పాడి దెలుపు చుంటి
కథగ దెలుపుచుంటి నాదు కథను" తేటతెల్లముగను

'ఇదిగో నేను' 'ఇది కథయని' యింపు గూర్ప విశదముగను
పాట కూర్చి రాగములతో పదము పాడి దెలుపుచుంటి
చిత్తగింపు మనుచు నీకు వృత్తములతో దెలుపుచుంటి
ఇంక నీకు నచ్చునటుల యెటుల దెలియబరుప గలను?

ఉరుము లురుము మేఘమువలె మురిసి యురిసి బలుకుచుంటి
కోకిలవలె కొమ్మమీద కూరుచుండి పాడుచుంటి
చిలుకవలెను పలుకు పలికి చిత్రముగను జెప్పుచుంటి
భ్రమరమువలె తూలి సోలి పదమువోలె బాడుచుంటి

పూవువోలె నా హృదయము పూచినదని దెలుపుచుంటి
కాని పిల్చి చేదరింప తగినవాడ నీవనంటి
తీగవలెను నా హృదయము సాగినదని దెలుపుచుంటి
కొమ్మకువలె నిన్ను జేరి గ్రుచ్చి కౌగిలింతునంటి

నాదు చింతలేమి లేవు నాదు కోర్కెలేమి లేవు
లోకరీతి నీతులన్ని లుప్తములయె మాయమాయె
నిన్ను దలచి మాటలాడ నింగి చుక్కలన్ని దొరలు
మాటలాడ జనులతోడ మాట పెగల దెందుచేత?

కరుణజూపు ఒక్కమాట గాలి మాటలివ్వి యేల?
నీవె నాకు సర్వమిలను నిన్ను జేర నొకటె కోర్కె
పాటలోని మాటలోని పదములోని మర్మమిదియె
చిత్తగింపు నాదు మొరలు శీఘ్రముగను దీవెనిమ్ము

చందమామ వెన్నెలవలె!

చందమామ వెన్నెలవలె చయ్యన నను బ్రోవరాద
మిణుకు మిణుకు తారలవలె మిలమిల మెఱసెద వదేల,

నీదు విందు నెమ్మొగమును నిర్మలముగ జూడదలచి
తెల్లనైన వలువదాల్చి యల్లన నిట వేచియుంట
శశి వికాస పూర్ణబింబ తారజ్యోతి జూపవు గద
విరియు చంద్రు హీనకాంతి విరియు లీలలేల స్వామి

నీదు దివ్యకాంతి జూడ నిక్కముగను తపనజేసి
నవ్య నృత్య నర్తకి యగు ధన్యజీవి వలెను నుంటి
అల సమ్మర్ధ వృత్తు నీలి జలదపటలి జూపవు గద
జల విహీన ధవళ కాంతి సరళ మేఘమేల స్వామి?

నీదు చిత్ర నక్షత్రములను నిత్యము నిల స్మరణజేసి
శ్వేతవర్ణ కాంతులీను శ్రీ పద్మమువలెను నుంటి
స్వర్ణారుణ దీప్త లోలుడు నక్షత్రపతిని జూపవు గద
శుభ్ర ధవళ చంద్రబింబ సొబగులేల స్వామి నాకు?

కోటి మదనతేజ నీదు గుణములు బట్టు స్మరణజేసి
గోకులమున రాధవోలె గ్రుంగి యెదుర జూచుచుంటి
మోహన మణి దివ్య మధుర మురళి పాట పాడవేమి?
వరగ బిమున సుఖము లొసగు పల్లెపాట లేల స్వామి,

ఒకటి యడుగ లోకనాథ యొకటి యిత్తువేల నాకు,
మర్త్యతలచి గమ్యములను మాయ లెన్నొ జేతువేల?
విన్న వీర నీదు కరుణ నిత్య శక్తి వదలజాల
నీదు మనను కలుగు వరకు నిన్నె మదిని దలచుచుందు

క్షణమైన జగతి నిలువదేల?

క్షణము జగతి నిలువదేల? సకలమేల భ్రమణమొందు?
రాత్రిపవలు దినములేల, రయముడులుకు లోకనాథ।

విశ్వమందు నణువణువును వికృతముగ మార్పునొందు
పట్టుచుండు నిలుచు క్షణము గిట్టు మతల బట్టుచుండు।
కాలచక్రమేల ఇటుల కీల్లమున్న గుణమువలె
అడుగువేసి పరుగులెత్తు అదుపునాజ్ఞ లేవరివౌకర।

జగతివస్తుజాలమంత జరుగు క్షణము రంగు మార్చు
గడ్డకట్టి నిలుచు క్షణము కాలువ వలె పరుగులెత్తు।
ప్రతిమ వోలె రూపుదాల్చు ప్రేతము వలె దళను మార్చు
సృష్టియెవని చిత్రరచనో? చిత్రమైన కల్పనగద।

నవవసంత పుష్పమిచ్చి నవ మధువుల చిందు టేల?
శిశిర పుష్పనిచ్చి మాతల శిథిలవడుచు పెందులకిటు?
క్రొత్త జేసి సృష్టినంత కులుకు టెవరి చతుర కర్మ।
అటులన్ని గాలజేసి యలరు టెవరి చతురవిద్య?

ప్రతిదినమును నూత్నసృష్టి। ప్రతిదినము నూత్నకళలు
ప్రతిక్షణమును విలయగతులు। ప్రతిక్షణమును క్షీణదశలు।
తెరలు విడును। తెరలు తొలగు। తిర్పినటుల జరిగిపోవు।
రంగనుంచి విశ్వమంత। రమ్య నాట్యశాల యేమొ।

అల్పబుద్ధి నదిస్వామి। అర్థమవదు జగతిమాయ।
వెలుగులందు చీకటుండు। వెలుగులుండు చీకటందు।
మంచిచెడులు కలిసిమెలిసి యుంచితముగ నాట్యమాడు।
శివపార్వతి వేషనటన। చిత్రమింక కథ ముగింపు।

ఇంతియేన నా వినతులు ?

ఇంతియేన నా వినతులు? అంతియేన నీ మౌనము?
ఇదియువింతె, అదియునంతె, యెన్నటికిది యంతమగునొ,

చింతలన్ని యొదిలి నీదు చింతలందు మునిగిపోతి,
పగలు వెనుక రాత్రి జరుగు వరగ రాత్రి వెనుక పగలు,
ఇటుల గడచిపోవుచుండె నెన్నో వర్షములు గడచెను
చింతమాన నెందువేత? వంతమాన్ప నెందుచేత?

పగలు రాత్రి యొక్క రీతి జరుగు దలతునేల యిటుల?
రాత్రి పగలు నీదు చింత రతిమునుగుట వలననేమొ?
పగలురాత్రి యిటులగడుప వరగమిగుల నను యెప్పుడు?
నీదు శక్తి ప్రోద్బలంబు నీదు శక్తి దెల్లవారు

భాస్కరుడెపుడుదయమొందు? పద్మమెప్పుడు వికసమొందు?
చందమామ వెండితెరలు జగతినిండు టెన్నడగునొ?
అన్ని మరచిపోతి స్వామి అంత చిత్తభ్రమ తమాయె
నన్ను నేనె మరచిపోతి నిన్ను గోరి నాటలయితిని

క్రుక్కిపోయె దేహమంత చూర్ణమాయె నాదుమనసు
నిన్ను బొందు వేదనంతొ నిన్ని వేళలు దెచ్చుకొంటి
ఏలనింత జాగరావు? ఇంకనేల యుండు వెనుక?
నాదునయన నీకనేమి కలుపుగలదొ తెలుపరాద?

మనసు కూడ వాదనంచు మదిని భ్రమలు గలవాయెమొ
వాదనార్పి సదమనంచు భ్రాంతినీకు గలిగెనేమొ
భజనలు చేయుదాను నీవిటు మది దలపదగున?
ఇంత దూర మొచ్చితిగద యింక నిన్ను చేరెదనుమ.

కఠిన మనసు వాడవంచు !

కఠినమనసు వాడవంచు కఠినములను బలికితినొ ।
కఠినుడవని నిందచేయ కఠినుడ నిటులైతి స్వామి ।

పూవుకన్న మెత్తనైన పూర్ణ పురుష నినుదలంచి
కఠిన శిలగ నిలిపి నిన్నుఁ గరగి పూజచేయ దగున ?
ఔను। నీవరెటుల వచ్చి యరసి మదిని పులకరింతు ?
స్ఫటికఁదెచ్చి పూజచేయ పాలరాతి నైతినేమొ ।

వెన్నకన్న తెల్లనైన మిన్ననైన నిన్నుఁ దలచి
నల్లమట్టి ముద్దలెత్తి నవసుగంధముల నీయదగున ?
ఇంత నలుపుచేసిన మదిచింతలెటులఁ బాపగలవు ?
నల్లమట్టి ముద్దవలెను నాదు మనసు మారెనేమొ

ఉభయసంధ్య కాంతులలరి ప్రభలుచిందు నిన్నుదలచి
పత్రముపయి నీదురూపు చిత్రముగను వ్రాయదగున ?
ఎంత తప్పు। ఔను స్వామి యెటుల బరిహరించెదనిక ?
మాసిపోవు రంగులవలె మదినిరంగు మారెనేమొ

కోటి కోటి నామములతొ కులుకు నిన్ను మదిదలంచి
ఒక్క నామమును జపించి యొంటి ప్రతిమ నిలుపదగున ?
ఇంతజరుగ నీవువచ్చి యెటుల వరము లొసగెదవిక ? .
ఒంటి నామమును దలంప నొంటివాడనైతినేమొ

కఠిన మనసు నీవుకావు కనికరించు స్వామి నన్ను
కఠినమనసు నాదె స్వామి కానిపనులు చేసితినొ
భవబంధము లన్నిద్రుంచి భవజలధిని దాటజేయ
నిష్కృతనుగు నా మనసులు విమలదివ్య క్షేత్రమొసగు

కాగలదెదో కాకపోదు !

కాగలదెదో కాకపోదు రాగలదెదో రాకపోదు
ఇంత వంతమేలస్వామి యిలనువేల్పు నీవెకాదె?

జన్మ దుఃఖమని తలచుచు జడభరతుని రూపుగాల్చ
నే గలనని యనుచు నాతో నిలిచితీర మాదెదనిక
దాహకొల్చి మోకరిల్లి దయను బ్రోవమని యడుగగ
చేయిద్రిప్పి మోముద్రిప్పి చరచర యెటో వెడలెదు గద

లోకకర్మ జలధియందు నికలుతనయి నే తపింప
'తరణి యిదిగో' 'దరులు యివిగో' 'దరినిజేర్తు' నని బలికెదు
నిజమిదికద యనితలంచి నీ కొఱకయి కదముదాప
'ఇటు లెరమ్మ' 'రమ్మ'టంచు నీట్ట జారిపోయెదవెటొ

'స్వరమి మాయ' యనుచునేను పూర్ణచింత నందియుంటి
'భయములేదు 'లే' దటంచు భద్రముగను బలికెదవిటు
'పరికద' యనితలచి నీదు సారస పదముల భరింప
పాదకలితు యొందుశూన్యదిని పదము లెపుడో మాయమగును

దారితప్పి బాటనుతచి దైన్యమునను నే కృశింప
పధికునిగను కలిసి నన్ను 'పథముజేర్తు' నని బలికెదు
కొంత దూరమేచ్చి నాతో 'వంతమాను' మనుచు బలికి
వెడలిపోవ తిరిగి మరల వెనుకటి దారులకెవత్తు

మాలనీకిగో నిచ్చుచుంటి నుదివి ప్రేమ వెల్లువవగ
స్వీకరింపు లేదయుంక చింపి తునిచి ధూళిగలుపు
అంతకాని యంతులేని యలసటలను జేయబోకు
చేతులెత్తి మ్రొక్కుచుంటి చేరదీసి దీవెనిమ్మ

ఏదో తెలియని రూపముతో !

ఏదో తెలియని రూపముతో ఈ మదిలో మెఱపెదవేలా?
ఏవో తెలియని పలుకులతో ఈ హృదిలో పలికెదవేలా?

ఒక భావమునూ హృదిలో నిలిపి - యూయలనూగెదనేలా?
క్షణమా భావము నిలుకడగయై - చంచలమొందుటదేలా?
శ్రుతియొక్కటిదో మనసున మీటి - గీతిని పాడెదవేలా?
శ్రుతి రాగములూ త్రుటిలో లయమై - శోకము నింపెదవేలా?

ఒక రూపమునూ మదిలో నిలిపి - యోరిమి పొందుదునేలా?
రూప మరూపమై మఱునిముసములో - రోదన వింపుదునేలా?
ఒక శబ్దములో నీవున్నావని - యొనరగ పలుకుదు నేలా?
క్షణమా శబ్దము నర్థరహితమై - సారహీనమగుటేలా?

ఒక చిత్రములో నీవున్నావని యొప్పుగ నమ్ముదునేలా?
చిత్రము మాసిన విధమున నాలో చిత్రవికల మదియేలా
ఒక మంత్రములో నీవున్నావని తూలలాడుదు నదేలా?
మరు నిముసములో మంత్రము తంత్రమై మది రోదింతునదేలా?

ఒక శిల్పములో నీవున్నావని యోచనో యందున దేలా?
త్రుటిలో కల్పన గాలిమేడవలె కూలిపోవుటది యేలా?
ఒక నామములో నీవున్నావని యొప్పుగ బల్కుదు నేలా?
చిత్త స్థిరత్వము నస్థిరభావమై చెదిరిపోవుటది యేలా?

చంచలుడను నే నస్థిరభావుడ చపల చిత్తుడను స్వామీ
ముక్తి నివ్వమని మోక్షమివ్వమని ప్రొక్కుటలేదో స్వామీ
నిర్మలమగు నీ వెలుగుల కెదురుగ పలిచెదు భాగ్యము నిమ్మా
చంచలమౌ నా మదిమను మాన్పి యచంచల ధ్యానము నిమ్మా

అలిగి యిటులు పలుకవేలను!

అలిగి యిటులు పలుకవేలను, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను తెలిపెదనిక,

ఆటుపోటు అలలవోలె ఆత్మవిధుర, యాచించితి
నా మాటలు వినగరావా, వినియుగూడ మదిరగులవా,
అందుకేను మౌనముగను సుందరముగ తెలియజేతు
జలజపత్ర హిమబిందువు జారిపోవను కదలునటుల,

పెనుతుఫాను గాలివలెను ఘోషఘోషమని పిలిచితిగద,
దరికిరావా నా యత్నములు దయగలుగదు వినియుగూడ
మూగవోలె బలుకలేక మూగసైగ చేసెదనిక
ఉదయపవన వీచికలలొ ఊగి సుమము విరియునటుల,

భూమికంప మొందినటుల భూమి బ్రద్దలైనయటుల
పెదవులదర గుండెలవియ పెద్దకేక వేసితిగద,
మాటమంతి లేని నీకు మధురముగను తెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు పాడినటుల,

అగ్నిపర్వతములు పగిలి యాకసమును తాకినటుల
వేదనతో నీకొఱకయి రోదనముల తెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ తెలిపెదనిక
మౌని లోకరీతి నొదలి మౌనముద్ర దాల్చినటుల,

నరసరక్తి భావుకడను విరహమేల స్వామి, నాకు?
ఎడమె నాకు సుదినమెందు నీకమగుదు విన్నవించి
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట వినుము
అధికమున వేమనియెను, అలుకభావ మేటికటగునా,

నీవు నేను నొకటిగాద /

నీవు నేను నొకటిగాద నీది నాది యొకటిగాద,
ఎందు కిటుల వేఱుబాటు, ఏలయిటుల కొందుబాటు ।

కలిసిమెలిసి యుంటిమిగద కరిగిన గత దినములందు
ఎందుకిటుల వేఱుబఱచి కందునటుల జేసితివిటు,
నాదుసొత్తు నీదికాద, నీదుసొత్తు నాది కాద,
ఏదోయిచ్చి పెరల నడిపి యిటు దఱుముట నీకుదగున,

కోటి కోటి కిరణములతో గూడి యొక్కటిగను నుంటి
నీ యనంత దివ్యప్రభల నిత్యముగను నణగియుంటి
విడిచి నిన్ను నొక్కక్షణము వేఱుదారి బట్టలేదె
ఎందుకిటుల విసరివైచి యీసడింతువేల స్వామి ।

నీతో నేను కలిసియుంట నిత్యముగను కోరుచుంటి
ఎదియొసంగ నది గ్రహింతు నెటనునుంప నచటయుందు
అమ్ముకొనుము నెవరికైన నచటచేతు దాస్యవృత్తి
నీదు యాజ్ఞ శిరముదాల్తు నీకయి యిదె సర్వమిత్తు

వేఱుబాటు చేసితివు విలువయేమి హెచ్చెస్వామి,
ఇంతెనీదు కర్తమనుచు విల్లువెత, నంపితివిటు
ఇట్టి భాగమేలస్వామి, ఇట్టి స్వామ్య మేల నాకు,
నీవ గొనుము సర్వములను నీదు పంచబడి బ్రదికెద

నేరు వరుసతోడ నన్ను వేఱుపనుల జెప్పు చేతు
దరిని దాపుతేరి నీదు దాసునివలె సేవజేతు
ఇంత తప్పు దెంచవేమి, యెందుకింత కఠినశిక్ష,
తప్పునొప్పు నడుగనింక దయదలపగ వేగరమ్ము

శూన్యమైన నా హృదయము

శూన్యమైన నా హృదయము సుడులురేగి కలతపడువేళ,
పాడుబడిన కోనలోని యిల్లు నేల కదిపెద విభు,

ఆకరాలు శిశిరమువలె నాకలలిచ్చి నేత్యతించి
మోడువలెను నా నిలిచిన మోడుశూన్య జీవితమున
మరల చిగురుటాకు తోడ మమతల మొలకలు వేసి
నవ వసంత రాగములను నా మది పులకించువేళ,

తీగలవలె నా హృదయము చిమ్మ చీకటులను క్రమ్మి
చీకటందు చీకటి యయి చింతజేయు నాదు మదికి
మరల చంద్రరేఖ జూపి మనసు తలపు మూర్తివేల,
వెన్నెలలతో నా మనసును వన్నెలేల చిలికెద విభు,

స్నేహధార యింకిపోయి స్నిగ్ధకాంతి తగ్గిపోయి
దీప్తినొందు ప్రమిదలోని దీపకళిక వలెను నుంటి
స్నేహధార లందజేసి స్నిగ్ధకాంతి పులకలిచ్చి
రాగములను మోదములను రంజనముల దేల్చువేళ,

అంతులేని మార్గమందు నాకలేని పథికుడనయ్య
నీదు నామమును స్మరించి నిర్మలముగ తోపుచుండ
తీరములను గనగజేసి ద్వీపములను సృజనజేసి
తీయని సుఖములను నిచ్చి దీప్తినేల నిచ్చెదివు,

నీదు జ్యోతి గలిసిపోవ నిదురు నాకు లేవ, స్వామి
బంధనముల విడగజేయు భావ గలుగునేమొ నీకు,
హర్ష మోదములను చిలికి యోగలేల జూపెద విభు,
వినుతికెర దారిజూపు నీకయి క్రమమెంది నిటుల.

నాదు బాట నడువవేల ?

నాదుబాట నడువవేల, నాదు పలుకు నమ్మవేల,
నీదుబాట విడువవు గద నీదు నమ్మకములు నీవి

తావులేల, మాలలేల, పూజలేల తిలకంటివి
నాదు మాట విశ్వసించి నాదు యాజ్ఞ నడుపవుగద
చపలాత్మవని నన్నెంచి బలిమి చయ్యన తప్పుగొలువ బోవి
పుణ్య పురుష జూచినావ, పురుషార్థము లెటుల గలవు,

భజనలేల, పాటలేల, పరవశమున ధ్యానమేల,
రాగమేల, తాళమేల, తీగెమీటు లేలనంటి,
నన్నుదూరముందు మమత నటన లెన్నొ సలిపితివిగ
ఫలితమేమి జేసిన పని, ఫల రసములవెటుల గలవు,

లోక విషయ వాంఛలన్ని విశదముగను త్రోయనేల,
సుఖముగలదు జగతి దాని సరసనంటి నడువమంటి
విషయ వాంఛ పరుడనంచు వికృతముల నాడితెన్నొ
నీదు పంతములు గెలిచెను విధుల నెన్ని ద్రొందితివట

నీవు నిన్ను జూచుకొనుము నీ శరీర మెటుల గలదొ
నీదు కంటిధారప్రధర నిండెకొలతు లటుల జూడు
నీదు కంటి కొలుకలతొ నీలిమల్పు లెటులనయ్యె,
నే దెలిపిన బాట నడువు నీదు బ్రదుకు పూలబాట

"తేనెలొద్దు పూవులొద్దు తియని విధులేమి లొద్దు
మాయలేడి వలెను నన్ను మాయ చేయబోకు—నీదు
ప్రశ్న ఫలము లందుచుంటి పరమశాంతి నందుచుంటి
నాదుబాట నడచిపోదు నను విడువకు నను విడువకు"

భవసముద్ర మీదలేను!

భవసముద్ర మీదలేను భవబంధ మొదలలేను
భవములోని పాశము నను బిగ్గియిటుల బందిచేసె

నురిసి నడచు బాటయందు నర్మముగను బయనమైతి
అడుగడుగున దుఃఖమీయు అరుగుదెంచి చుట్టివేయు
సుఖము దూరముగను నిల్చి సుస్మితముగ సైగచేయు
దరికిచేర దూరమేగి జరిగి నన్ను చింతబఱచు

నడుమచేయు యాత్రయందు నడచినడచి వెనుకబడితి
అలవిగాని యాతనలతొ యాత్ర ముగియదెందుచేత,
గుడులు గోపురములు అవిగొ గోచరించి మురియచేయు
అంతలోనె చిత్రరీతి నగుపడకెటొ మాయమగును

తీవ నడచు మార్గమందు చీకటిపడువరకు బోతి
వెలుగుకిరణ మందుకొనగ విసుగులేక పయనమైతి
శాంత పర్ణ కుటి యది యదె చల్లగ మదిగోచరించు
నడచుచున్నకొలది జరిగి నను దూరము చేయుచుండు

నీటిలోని చేపవలెను నిలువక నెట యీదులాడి
చేతులవిసెగాని దరికి చేరలేక విఫలమైతి
అవలిదరి యగపడునదె ఆత్మవిభుడు గనపడునదె
దరికి చేరుచున్నకొలది దరులు జరిగి దూరమగును

ఇటుల యాత్ర లెందుకేల? యీప్రయాణ లెందుకిటుల?
నరుడు బొందు నాశలవిల నరుడు భ్రమయుచుండు కిటుల?
నరుని నిచ్చవానిచేసి నటుడు సలుపులీల యేమొ?
ఈలీలల యంతుమాపి నిలయమొసగి కరుణగావు,

శిల వలె నిల కదలవేమి?

శిలవలె నిల కదల వేమి? చిత్రమువలె పలుకవేమి?
మాటలేక కదలక నిటు మౌనముద్రలేల స్వామి?

భూముల నిను నడుగనైదె పురములం బది గోరలేదు
పుడమిని గల సౌఖ్యరాసి పుణ్య ఫలము లడుగలేదు
ఒక్కచేయి జాచితివిదె ఒక్క వరము గోరితివిదె
నీదు చరణముల గలిగిన-పాదపీఠి జేయమంటి

చందమామ నిమ్మనుచును పందతార లిమ్మనుచును
నింగి నీలియందు తొలుకు నీలికాంతు లడుగలేదు
ఒక్కపలుకు పలికితివిదె ఒక్కదాన మడిగితివిదె
పూలమాల యందు నీదు పూవుగ నను నుంపమంటి

చక్రము నిను నడుగ లేదు శార్ఙ్గము నిను నడుగలేదు
భక్తుల హృది ధైర్యమిచ్చు పాంచజన్య మడుగలేదు
ఒక్క నామమును జపించి యొక్క చదువు చదివితివిదె
జయలువెట్టు భక్తజనుల జయఘంటగ జేయమంటి

స్వర్గసుఖము లడుగలేదు స్వర్గఫలము వేడలేదు
యోగివరుల మౌనివరుల యోగవిద్య లడుగలేదు
ఒక్కపూవు విసిరితివిదె ఒక్కమాల వేసితివిదె
అభయ హస్తముద్ర యెదుట నిర్భయునిగ జేయమంటి

కామమేమిలేదు స్వామి కరుణ బ్రోవ వేడుచుంటి
సుఖము లడుగనేల? మరల దుఃఖమునకు బోవనేల?
సుఖము వలదు దుఃఖ మొలదు సుందరమగు నిమ్మదలచి
శరణమంటి చిత్తనుండు చయ్యన ననుఁ జేర్చుకొమ్ము

జ్యోతి నేల విడిచితివిటుం?

జ్యోతి నేల విడిచితి విటు, జ్వాల నేల విడిచితి వటు,
సుంత వెలుగశ్లేని నీకు యింత గర్వమెందులకిక,

నాడు ప్రభుని శుద్ధబ్రహ్మ నవ్యతేజ మొలికితివిగ
ఇష్టట గలవు నారిపోవు నల్పదీపకళిక వోలె
నాడు సుప్తి యమరసుఖము నేడు దుఃఖ యమథపములు
ఇంతనైన విశ్వవిభుని వంకతేర భజనసేయి,

ఒనర నాడు వేదమందు ఓంకారము వలె వెలిగితి
పల్లెప్రజలు పాడు పాట పదమువోలె నేడుగలవు,
నాటి నిత్యసుఖముతోడ నేటి స్వల్పసుఖము గనుము
కంటినీరు గార్తువేల, కమలనాథు నాశ్రయింపు,

నాడు ఋషులు ప్రభుని దలచు నపకవనము లోలను గలవు
అరయ నేడు పామరజన యజ్ఞమ్ము వలెనుగలవు
శుచి మలినపు తారతమ్య చోద్యము లిక తెలిసెనుగద,
అహము నిన్ను వింతజేసె నహంకారమును హరిభజింపు

సుఖములన్నియు నాశరేత శుభనిపదము లొదిలితివిటు
సుఖము దొరకదాయె నీకు దుఃఖములలొ తగులుకొంటి
సుఖము దుఃఖ పాప పుణ్య సుడులనుండి దరికిరాక
నలనులబడిన చేపవోలె వగచి యెగిరిపడుదువేల,

అహము విరిచి వ్రమతలను నాత్మబోధనలను వినుచు
జగతి సుఖపు టాశలేక జాగృతివయి నడచికొమ్ము,
మంచిపనుల నాచరించు మధురవ్రతము స్వీకరింపు,
సర్వలయుడు దరిగొని నిను సర్వమందుఁ గలిపివేయు,

వెంటవత్తు నీ వెనుకనె!

వెంటవత్తు నీవెనుకనె వేయికల్పములు జరుగగ।
జంట విడువ నెప్పుడు నీదు వెంటనంటి యుండెదనిక।

నీడవలెను ఛాయవలెను నీవెనుకనె నీదుముందు
నిన్ను క్షణము విడువననుచు నిశ్చయముగ బలుకుచుంటి।
ఇట్టి స్నేహబంధనములు నింతవనుడు నీకు తెలియు
కొంగువలెను నంటియుండి చెంగువలెను బ్రేలుచుందు।

తల్లివెంట పాలుత్రావు తరలివచ్చు పాపవలెను
నవ్వినవ్వి యేడ్చియేడ్చి నవ్వుతో త్రుళ్ళి జారగొందు।
చంకనెక్కి కౌగలించి చక్కనైన మోముజూతు।
పదములబడి యడ్డునిలిచి కదలనీను నడుచునపుడు।

గ్రుడ్డువీడువరిన పక్షి కూనవలెను నడచివత్తు
తల్లిపైన నీడ నెక్కి మెల్లిగయొదిగుండెదెపుడు।
గింజ గింజ కఱచినోటి కివ్వ నందుకొందువేగ
నీవెనుకనె నేనతిగెద। నీయడుగుల బడి నడచెద।

నీడనుగద నీదురూపు। నీడవుగద నాదురూపు।
నన్ను వేయిబలుచు తలపులెన్నదైన చేయబోకు।
నిన్నువదిలి మఱచిపోను। నిజముసామి ప్రతిన యిదిగో।
నీవులేక నేనులేను। నీవికాన లేనునేను।

ఎన్నొ యెన్నొ జన్మలెత్తి యేమ తుదకు పరుడనైతి
నందుకొందు దారులెన్నొ। సందియముల ప్రోవులెన్నొ।
మనసుమాట విలకడగను మర్మముగను దెలిపితినిటు
'కావు' లేక 'దూరు' నిన్ను కలకాలము నంటియుందు।

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. కీ, శే. పగిడిమఱ్ఱి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి,

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికారు కాని భారత భాగవత రామాయణాది బహు గ్రంథములందలి పద్యములు. కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. స్త్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్రప్రేమతో వారు పెంచి పెద్దజేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తిగేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గానంచిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని,

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును,

విధేయుడు,

ప్రచురణ కర్త.

రచ్చకెక్కి నలుగురబడి

రచ్చకెక్కి నలుగురబడి రద్ది సేనె బడుచునుంటి।
గుట్టమీద కొలువుదీరి గుండ్రాయిగ నుంటివయ్యా।

నన్ను బ్రోవ వచ్చుననుచు నన్ను గరుణ గాతువనుచు
లోకమునకు దాటి నేను శోకములలొ దిగుచుంటి
లోకమంత నన్ను జూచి లోలురనుచు బరిహసించు
నీవురావు। కరుణరాదు। నీరు నిమ్మకెత్తినటుల।

నీదు నామ చింతనలతొ నిఖిలమంత మఱచిపోతి
అన్నపానములను నన్ని అసలు మఱచిపోతినిగద
బంధుమిత్రులంత జేరి వరగపిచ్చిదన్రి నవిరి
పట్టిచూడవేమిస్వామి। పరగమనను చింతవంత।

నల్లరాయి కలవటంచు నలుగురు విను వారిపోయ
భక్తజనుల బ్రోవ బ్రతుకు వచుచు యెదుర పలికితిగద
నినుగుతించి పాడలేక నిలువవేమి? నాదు వెనుక
నిన్ను నిందచేయువారి నీవు రక్షచేయదగున?

"ఇన్ని యేండ్లనుండి నీవు ఇంతభక్తి సలిపితి వీటు
ఒక్కసారి జూచినావ? యొసరనీదు స్వామి" యనుచు
ఎటులచెప్పగలను స్వామి? ఏమనుదును నోటితోడ
ఒక్కసారి కనబడు ప్రభు। ఓసరిల్లి మ్రొక్కెదనిక।

నలుగురనిటు పేలసైతి। నలుగురనిటు హేళనైతి।
ఇటుల నినుగుతించుచున్న యుక్తులను దెప్పుకొంటి
కాదు, కాదు, నిట్టిదంత కఠినమగు పరీక్షయేమొ।
శ్రీచరణములిటు నిలుపుము। చిత్తపూర్ణమును చేతు।

వి • య

కలకాలము నుండి ఋషులు

కలకాలమునుండి ఋషులు కనగలేని నీదురూపు।
అల్పబుద్ధినైన నేను నలసి యెటుల జూతు స్వామి॥

వసుధయంత గానబడెడు వస్తుజాల మంతగూడ
అణువుల సమ్మేళనమట। యణువులు పరమాణువులట॥
పరమమైన యణువునందు పదవిదీప్తియుందు నంట
అణువుజూడ జాలను పరమణువు నెటుల గనుగొనెదను॥

సకలమునంటు గిరులపైని నదులపుణ్య సలిలమందు
పల్లరాతి శిలలయందు పాలరాతి ప్రతిమలయందు
నీ విరూప విమలఛాయ నిర్మలముగ నిలుచునంట
కోరియిల్లు కదలలేను కొండకోన లెటుల బోదు॥

కానిపించు వ్యోమమందు గానబడెడు ఇనుడుగాక
కోటిసూర్య కాంతిగూడి కోటిసూర్యులుందు రంట
కోటిసూర్య మహసుల మతి కోరి దీప్తి దీప్తువంట
దీపమునికి జూరజాల। దివ్యమహసు లెటుల జూతు॥

భక్తి నిలిపి సత్యమందు రక్తికెంచు యోగులందు
యజ్ఞయాగ తపములందు యాజ్ఞికజన ధ్యానమందు
తపములందు జ్ఞానులందు తత్త్వమందు నుండువంట
యజ్ఞయాగ తపసు లేవట। అయ్యో। అయ్యో। యెదటనేను।

అల్పులందు నల్పరప్రభు। ఖలులయందు ఖలుడనేను।
మనసునిల్పి విన్నజేరు మర్మమెఱుగు యుక్తిలేదు।
దివిభువిని నిండియున్న దివ్యప్రభల వెదుకజాల
పక్షపాత దృష్టిబాపి భవబంధము దొలగజేయి।

వందన మిదె పంతులయ్యా!

వందనమిదె పంతులయ్యా। వారధి నిల దాట జేయి।
ఓనమాలు నేర్పుస్వామి। ఒకటి రెండు మూడు నేర్పు।

సత్యమేదొ తెలియజేసి సత్యమైన జ్యోతిజూపి
సత్యదేవు సాక్షిజేరు సత్యపథము దిక్కుజూపు
బెత్తముదిగొ పంతులయ్య బెదరజేసి యదరజేసి
మంచిచదువు చెప్పి నన్ను మంచి మనిషి జేయుస్వామి

పావనమగు యీ ధరిత్రి ప్రాణికోటి కంతటికిని
అలరి పీడ జేయకుండ నాజ్ఞలన్ని నేర్పునాకు
పరవనితల దల్లులవలె పరగనేను దలచునటుల
శుద్ధభావ సదయహృదయ సూక్ష్మములను బోధజేయి

పరధనముల పరసొత్తుల పాలునొందువారగాక
ఉన్నదానితోడ తృప్తినొందునటుల పారమియ్య
గుంటిఖలను దీయజేసి గురుబోధను జేయి నాకు
ఆశలనెడి కలుపుమొక్క లన్ని హృదిని దొలగజేయి

ప్రేమకరుణ భావములతొ పెన్నిధియగు హృదయమిచ్చి
పరుల సుఖముగోరు నేను సర్వములను నొద్దునటుల
తిండకొయ్యవేసి నాకు భాగవతము బోధజేయి
భారతమున కృష్ణునివలె భవ్యగీత బోధజేయి

అహము నేత్యజించునటుల యదచి తిట్టికొట్టి దెలుపు
వినయబోధజేయి నాకు విశ్వమంత నేలయింప
కాలాపేతులంటగట్టి కలచి తత్త్వబోధజేయి
మానవత్వ మర్మమంత మనసుబట్టి తీర్థమువగ

ఎంతదూర మీ పయనము ?

ఎంతదూర మీపయనము, ఎంతకాల మీ ప్రణయము,
చెంగి హార్ద్ర కోశములతో ఆలధిసేదు ఇన్నినాళ్లు,

పూవుపూచి రేకవిరిసి పులకరించు నాదుమదిని
తావిరూపు నమ్మతేరి తమపు పరిమళింతు వేల,
క్షణము నిలిచి తనులుకలిపి కలగి వేగ జనెదవేల,
తాపమునను వారిరాలి తమపు ధూళి గలుపుచుందు।

వింగిపీలి మేఘమువలె నిలిచి తిరుగు నాద్రితుహిన
హృదయపీఠి మెఱపు మెఱసి నదయహృదయు దరహాసవిత
తనులు రెఱచి జూచుసరికి తనుమరుగయి దాగెదవెటొ
కంటినీటి కోశములను గరిగి భూమి దడుపుచుందు

పుడమిరూపుదాల్చి నేను పులకరించి జూచుసరికి
నీలమేఘ శ్యామువవయి నింగి నాట్యమాడెదుగద
చాపుతేరి సేదదీర్చ దయనుదలప వెందుచేత,
మాటమంతి వలపుతేని తుగధిప్రణయ మెందులకిక,

వనముదాటి గిరులుదాటి శూన్యమునకు తోవు నాదు
వీరరూపు దాల్చినన్ను పితవెందుకేత స్వామి,
తారికాచి యద్దునిలిచి దయమదలప వెందులకిటు,
ఎందుకిటుల నెంతదూర మీ పయనము నేను నీవు,

తప్పు నేను తెలిసికొంటి తగువుతేదు నీకు నాకు
నీవు నేను నేను నేను అనుకొనుటయె నాదు తప్పు
అర్థమౌను మనసు విప్పి నాకుబయట జూడదగునె,
మర్మమెదుమన్న విప్పి కంటకోర జూడదగున,
వేలుఎత్తి మొక్కుచుంటి, స్వీకరింపు కరములారా,

ఎన్నిమార్లు రమ్మనెదవు?

ఎన్నిమార్లు రమ్మనెదవే? ఎన్నిమార్లు పొమ్మనెదవు,
యాచకుడని నమ్మదలంచి యాతనలను బెట్టవలదు

నిదురలేచి లేవగానె నీదు స్మరణజేయుచుంటి
నీదుచిత్రపటముచేత నిన్ను ముందు జూచుచుంటి
చేతులెత్తి మ్రొక్కుచుంటి చేయిజాచి యడుగుచుంటి
ఏది, నీదు కరుణ దాన మిచ్చి నన్ను గావరాద

మాలద్రిప్పి జపము జేసి మదిని నిన్ను భక్తిదలచి
అర్చనముల పూజజేసి యంరి కీర్తనల బలికితి
ఆత్మప్రదక్షిణము సలిపి యహరహము నడుగుచుంటి
ఏది, నీదు కరుణరాదు, ఇంతనుంత రాల్పవుగద

సాయసంధ్య వేళలందు సరిగ నిలుతు కోవెలందు
మంగళమగు నీదుచరణ మధురగానములను విందు
మంత్ర పుష్పహారతులను మరి మరి తిలకించుచుందు
ఇంత పూజలందిగూడ ఏది? నన్ను బ్రోవవుగద

నిదురబోవు సమయమందు నిన్నె మదిని దలచుచుంటి
నిదురలోయి నపుడుగూడ నిన్నె కలవరించి పిలుతు
ఇంకనెప్పుడు నెటులయడిగి సంకటమును బాపమనను,
ఇంతలోభి ప్రభుడవంచు నిపుడెగాద నాకుదెలిసె

ఇన్నిసారు లడుగవలెన ? యిన్నిమార్లు వేడవలెన ?
నీవు దానమివ్వలేవు నీకు త్యాగశక్తిలేదు
ఇంక నన్ను దానమడుగు మిచ్చెదనిక ఉన్నదంత
అందుకొనుము చేయిజాచి యాత్మయిదిగో స్వీకరింపు.

ఒక్క శపథ మూనితి నిదె

ఒక్క శపథ మూనితి నిదె ఒక్క వ్రతము పట్టితినిదె
నిన్ను జూచు నంతవఱకు క్షణము శాంతి నొందననుచు

అలలవోలె హోరులెత్తి ఆహరహమును నినుదలచుచు
శీతకాల మేఘమువలె శీఘ్రముగను బరువులెత్తి
ఆ దిశలను నీదిశలను అంతట నిను వెదకుచుంటి
నీ కొఱకయి యీ యిడుములు నీ కొఱకయి యీ సొగయుట

అపరకను ఈ పరకను అరనిముసము శాంతిలేక
విదినిరానుములను ఎఱిఁగి విసువులేక చింతనంతా
పిచ్చుకెటుల గూడుకొఱకు ప్రిదిలి బాధనొందినటుల
నేనుగూడ నటువలె ప్రభు! నీకొఱకయి కుందుచుంటి

దూరదూర సీమలందు దుర్గమమగు కొండలందు
మధువనముల పుష్పములలో మధువునంత ప్రోవుజేసి
తేనెటీగ యెటులగూడు తెచ్చుకొనె శాంతిలేక
అటువలె ప్రభు నీకొఱకయి అహరహమును తిరుగుచుంటి

వేగుచుక్క పొడవగానె వేగలేచి వినుతిసేతు
మేలుకొలుపు పాటపాడి మిగుల నీదు భజనసేతు
స్నాన సంధ్య జపముచేత సావిత్రి స్తవముచేత
దినమునంత నీదుస్మరణ దీనతనయి సేయుచుందు

సజ్జనంతో స్నేహమాయె సాధువులతో సంగమాయె
నిదురవోవు నంతవఱకు నీ గుఱించి తలచుటాయె
చేసితి శపథమును నిన్ను జేరువఱకు నాగననుచు
నా శపథము నెగ్గజేయ బాబు శాంతి గలుగజేయు!

జగతిలీల నీవె కాద?

జగతిలీల నీవెగాద, జగతివెలుగు నీవెగాద!
జగములోని చేతనజడ జాగృతంత నీవెగాన!

క్షణమునందు సుఖముగూర్చి సరసరీతి నవ్వుచుందు
నిముసమందె వేదనలతొ నిండుమదిని రుదనజేతు
హాస్యరసన గీతిబాడి యభినయింతు నెందులకొటు!
సుఖము దుఃఖమనగ లేవొ, సూనృతములు కావొయేమొ,

అంతలోనె యాసలన్ని వంతబాడి నటులమందు
అంతలోనె విఫలుడనయి యార్ద్రవముగ ఘోషసేతు
ఆశవిషాదముల గీతి నాలపింతు నెందుల కిటు?
ఆశనిషాదములు నిజమ, అభినయముల మనసున కివి!

బంధుమిత్ర జనులతోడ బరవసింతు నొక్క క్షణము
పరవశించి క్షణములోనె పరివేదన రూపుమారు
పారవశ్య వేదనలిటు పరిహసితమొ! నిజములొ మతి!
నాదుమదిని నలుముతున్న నలుపుతెలుపు మలినమేమొ!

చిత్రముగను జగమంతయు చిత్తమునకు దోచుచుండు
నిజమదేదొ! కలయదేదొ! నిలకడగను బోధపడదు
శాంతినిచ్చు పథ మదేదొ సరిగదారి తెలియలేక
నాటకమున నటునివోలె నలుదెసలను దిరుగుచుంటి

పుట్టుగ్రుడ్డి నేను స్వామి పుడమిరూపు తెలియలేను
శోక సుఖదజలధియందు గ్రుంకులు కలుపలేమ స్వామి
జగతి మాయజాలమందు విగతకల్మషుడను గాను
వెలుగుజూపి యూత మిచ్చి వేగ నన్ను గలుపుకొనుము

బ్రతుకుమీది భ్రమలురోసి

బ్రతుకుమీది భ్రమలురోసి ప్రణతులిడితి మోకరించి
నీవె విభుత ప్రభుతవంచు నిండు మనసు కావుమంటి

చివురుటాకు రెమ్మలందు చిత్రముగను పూవుపూసి
దినములోనె వాసనుడిగి చక్కదేక ధూళిగలియు
త్రుటివి గలుగు సౌఖ్యమునకు తూలిపోవనేల జగతి!
సుమము రాలినటుల ధాలి సుప్తిజెంది వాడిపోదు

నవవసంత కాంతిలోన నవనవంతా చివురులొడుగు
శిశిరఋతువు తొంగిజూడ చివురులన్ని పండుబారు
ఒక వసంత శోభనమున కొసర కాలిగత్తెతోం
అతుపంది రాలినటుల యుటులనేను రాలిపోదు।

వసుధయందు కనులజూచు వస్తుజాలమంత యిలను
ముందొ వెనుకొ రేపొ మాపొ మూలమ్ముగను నాశమొందు
విశ్వరచన వింతకథకు వివరమేదొ బోధపడదు
సృష్టిగమన విలయము లీల దృష్టికంది బోధపడదు

సృజన విలయ మర్మములను సూక్ష్మముగను దెలిసికొంటి
సృజనకర్త బాలకుండు సృష్టియతని బొమ్మరిల్లు
అణువణువున జగతియంత యతనిచేతి యాటబొమ్మ
ఆదినంత కాలమాడి యలసి విసరి నేలగొట్టు

కాలునతని పరిహసింప దగ యదేల దేవదేవ
పాపలందు నవ్వునవ్వు వరసుపరుషు ఏపెకాక?
నన్ను నాదరింతువేని నాదు స్వామివంచు దలతు
పరగ నన్ను బ్రోవకున్న పాపవంతు బరిహసింతు

నీదు తప్పు లెంచవేమి ?

నీదు తప్పు లెంచవేమి? నీ నడతల మార్చుకొనవు
ప్రభుని తప్పులెంచుటేల? విధిని నింద జేతువేల ?

నిశ్చలముగ మనసు నిలిపి నిండు ప్రేమ బిలిచినావ?
నిర్మలముగ మది దలచి నీదు స్వామి దలచినావ ?
నోటస్వామి యని బిలిచెదు నెటకో మనసు పంపుచుందు
ఇది యభక్తి? కాదు కాదు - మది చపలము వికృతమగును

లోకచింత నాదిలితినని లోలత బిలిచెదవు నెపుడు
కోర్కెలపయి పెనుగులాట కూర్మి విడదొక్క క్షణము
క్షణము మౌనమూనవు కద మనసులోని కదలికలను
కోర్కెలెన్నొ కోరికోరి కొండలెన్నొ యెక్కెదవిల

ఎంతమంది మానవులతొ నెంతచిత్ర స్నేహములను
మాటలెన్నొ బలికెదవిల మధువులెన్నొ నాలుకయందు
పరులమనసు నొచ్చునటుల పరుషపదము లెన్నొ బలికి
కంటనీరు గార్చునటుల కాలుచిచ్చు పెట్టెదవిల

చీమచిటుకుమనిన గలచిన చిదిపివేతు వెందుచేత ?
పాముజూచి పెలపునంది పారిపోదు వెందుచేత?
పశుపక్షుల ప్రాణమంత పరగ మంచె నెక్కి తినిల
ఇన్ని యాశలుంచుకొనుచు విభుని జేర గోరదగునె ?

అపుడు స్వామి నా దెసకును అక్కరయగు మాట నిజము
నిశ్చలముగ నన్ను దలచి నిజమనమున గొలువలేదు
కోరికలతొ యాచనలతొ కుందుచుంటి లోకమందు
నిందలాడ తప్పునాదె విధి తెలిసెను నీక నెమ్మి

ఎన్ని బాధలైనగాని !

ఎన్ని బాధలైనగాని యెన్ని యిడుమలైనగాని
నీకొఱకయి యెదురుచూతు, నిశ్చలమగు దీపమువలె,

తేనెటీగ యడవులన్ని తేనెకొఱకు దిరుగునటుల
మధువుగ్రోలునంత వఱకు మధుపమెటుల శాంతి గొనదొ
నేను గూడ శాంతిగొనను, నిన్నుజూచునంత వఱకు
నిశ్చలముగ నిన్నె వెదకి నీపదముల నాశ్రయింతు

సరితవేగ జరుగుచుండు నొరిగితిరుగు మలుపులెన్నొ
దూరయాత్ర లెన్నొ సలిపి దుముకు తుదకు సాగరమున
సరితవోలె నేను గూడ సరగున పయనించి తురతు
నీయనంత సంద్రమందు నేను చిన్ని తరగనౌదు

పూలతీవె కొమ్మదాక పూనిలేచి లేచి పడుచు
తుదకు కొమ్మదాకి గ్రుచ్చు తొడుగు మధురప్రేమ ముడుల
నేనుగూడ నిన్నునొంద నిలిచి పడుచు నిన్ను గ్రుచ్చి
మృదుకరములచేత నీదుమృదుపదముల ముడులువేతు.

సహజ మధుర కాంక్షలన్ని సత్యములయి జరిగితీరు
ఏది యెవరుకోరుదురిల యది జరుగును స్వామిదయను
నీదారేదొ, యంతెగాని నిశ్చయముగ జరిగితీరు
కథకు మొదల దెటులగలదొ, కథకు తుదయు నటులయుండు.

నీపదముల యాశలన్ని నిలిపి నిన్ను జూచుచుంటి
నామదిగల వలపు సుడులు పదులవోలె చెలగిలేచె
నీదుస్మరణ నా పెదవుల నిరతము పలికెడి పలుకులు
విశ్వవిభుత, కనికరించి వేదనలను బరిహరింపు.

వరము లడిగి వ్యధనుంజేయు

వరములడిగి వ్యధమజేయ, వాంఛలడిగి క్రుంగదీయ,
నిలువకుండ నన్ను ధరను నీలమూదిజేసి గలుపు,

అంబరమున తారవోలె వెలుగుకోర్కె లేదు స్వామి,
మిక్కుటందు చంద్రునివలె వెలుగ నాకు శక్తి లేదు,
దివ్యకిరణ మండలమున దీప్తినగ శక్తి లేదు,
నన్ను ధరణి జన్మనీక నాదు త్రోవ మూసివేయి,

వరము లిత్తు వేమొ నీవు వరముల మఱి నేమగుదును,
మత్తువగుదు మత్సరమున మదముజెంది వ్యవహరింతు,
కన్నుమిన్ను గానకుండ కఠినమనసు నయ్యెదనిక,
మొదలికొత్తు భ్రష్టుడనయి మోము వ్రాల జనులునవ్వ,

లోకనాథ, తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంటి సుఖములంటి కూర్మిమోద మందలేదె
నేమ సుఖము లందగలను? నీవరముల తీవసంది?
వరములేల విశ్వభర్త, వచనమిమ్ము కరుణత్రోవ

కనుట వినుట కాదు స్వామి, గలిగినమది యనుభవముల
బొందుచుంటి కావున నిటు వేడుచుంటి యెదురునిలిచి
వరములొద్దు, కోర్కెలొద్దు వరుసలెన్నొ కలుపబోకు
నీవెనాకు వరసనావి నీవెనాకు దిక్కుమొక్కు.

వాళనుడవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంటి
పంచభూతములను గలుపు వరగ నాకు జన్మనీకు
నాదునాత్మ విమల సుమము నవవిధులుగ స్వీకరింపు

సఖుడవంటి సఖియవంటివి

స[illegible]వంటి సఖియ వంటి సర్వలోకము నీవంటి
దో[illegible]లను నెంచబోక దోసిలొగ్గి వేడుకొంద

మ[illegible]పంటి పర[illegible]ంటి మధుర గోప[illegible]
చీ[illegible]ంటి దోమంటి చీకటిగల దీప మంట
నీ[illegible] చపలంటి నేల[illegible]
తీ[illegible]టి నడుమునేల సర్వమంటి ధూళింటి

సూర్య చంద్ర గ్రహములెల్ల నాటిగ నిను నిపయుంద
ఒక్కటొకటి మింటకెక్కి ఒక్క టొకటి యస్తమించు
నిదురమాని రాత్రియంత నీకొఱకయి యెదురుజూతు
తెల్లవారుచుండె రోజూ చల్లగ నొకగాలి వీచు

చూపుతగ్గె గళముతగ్గె, బ్రతుకు సాగదు, దేహమంత
కోపు శాంతి క్షీణమాయె ముడిపడనిచ్చునె తీరికెక్కె
పూలపైని చేలనుండి పూచి జారుచుంటి స్వామి
ఇప్పుడైన రావదేగ, యింక యిటుల వేసుకలేవు

ఇంకవిన్న జూదననుచు నీవిట దిగరాండి బ్రతుకి
కంటిలోన కటులనేను కరవలమంట గూరియుంటి
అస్తమించు తారవలెను నస్తమయము నొందుచుంటి
నీవు లేవ? యున్నావా? నీ వలవల చూపుజూడు

సాంప్రదాయములు గలిగిన

సాంప్రదాయములు గలిగిన యింటి యాడపడుచు నేను
నీ సిరితలం మెచ్చవింక నీదుగారి నడువనింక

పట్టుధోవతులను గట్టి పట్టు వస్త్రములను జుట్టి
పూలు చేతబట్టి పూల రంగనివలె వెడలితివిగ
ఇంటనున్న చెంచాదాసి కింటినీదు ధాటిలొంక
[illegible] ఓలిగి వాహనముల ఉత్సవములు జరుగ నీకు

ఒక్కమాట ఒక్క పత్ని ఒక్క బాణ మనుచు దెలిపి
పేరమంత తిరిగి నీవు [illegible] గద
[illegible] వచ్చితివు నీవ తేము
[illegible] నేనయితిని పరి[illegible] వచ్చెనైరి

[illegible] గోత్రములను తేవి కోటినుండి జేరుచుట
[illegible] పట్టుచు [illegible] దగో [illegible] జే[illegible] చుపట
అంటుంచి వారిగలసి యాలింగన మొనర్తొల
పుట్టెనంత చూడజాల పుట్టినింట కేనుతోడు

సాంప్రదాయ గర్వములతో చనువుపిడి తగవులాడి
అల్వవిభుని పాదములో యిడ అమగ్రేసు గొలుపోతి
బట్టెవచ్చి స్వామిపరుణ నట్టిటొందు జనులనడుగ
అహముజేనివారె ప్రభుదు నాత్మకైన చుట్టమునట

అహామువలన నీ విధముగ నవ్వివసులు ధ్వంసమయ్యె
అహముువలన [illegible] నాత్మనిభుని బొందనైతి
అహామునొదిలి వినయముగను నద్యుతునిదె గొలుతువింక
అరవిరేమి [illegible] యాపనులను జేయుచుందు

వేడ్కఁగొలుతు గోదాస్వామిని

వేడ్కఁగొలుతు గోదస్వామి వేడి నిన్ను నిలుచుట యిటు
పూవుతేనె పుష్పాదులను గ్రోలిన విరజాజులివ్వ

తరులకొమ్మ కొమ్మలందు తరుణమగు మొత్తలందు
పూచిన పుష్పరేకల మధుపమ్మునయ్యె నా హృదయము
వేడుకలయి గోదాస్వామి వేడి నిన్ను నిలుచుట యిటు
సుందరమగు నాదు హృదయ చందనమును నీకివ్వ

నింగినీలి యంబరమున నిలుచు వేళ తారలందు
చందమామవంటి పూర్ణ చాటువేళ నా హృదయము
ఆటలాడగాదు నిన్ను సరుగు దెంచుమని పిలుచుట
పూర్ణహృదయ బింబమునిడి హార్తి జేయ నీ పదముల

ఉదయసంధ్య మసకలందు కదలు వెలుగురేఖలందు
సుప్రభాత అరుణబాల పరికిరణము నా హృదయము
రాసక్రీడ సలుపగాదు రతులనన్ని కోర్కెగాదు
రుచియగు నా హృదయరేఖ పుష్పమందు గలుపుటకయి

నింగిపుడమి కలిసిన క్షితిజ సంగమమున సుందరివలె
అందమైన వనరేఖా సుందరములు నా హృదయము
ఆశతోను దీర్ఘముగ సరసిగాదు నిను పిలుచుట
అందములను నాదు నీదు సుందరమున గలుపుటకయి

ఈ విరహము వేదనముల వీటు విన్నవించి నే పిలుచుట
మత్తుకొలుపు గోదుస్వామి మరులు తెంచి గోదుస్వామి
కోర్కెకొలుపు గాదు లేక కోర్కెదీర్పనునియు గాదు
కొనను మిగులకుండ నాదు కోర్కెలన్ని త్రుంపమనుచు

కాఱుమబ్బు పొరలయందు

కాఱుమబ్బుపొరలయందు కాంతిరేఖ యెచ్చటిదిట
దిశలు క్రమ్ము చీకటులందు దీపకాంతి యెచ్చటదిట

నిన్ను జేరు కాంక్షగూడ నిఖిలమంత నేత్సజించి
అంధకార తనుసులందు పెరుగుచుండె నీ కొఱలు
కారుమబ్బు లావరించి నావలాదు తీక్షమైన
నిర్జనమగు యీ స్థలములు నిఖిలము గిరిపోద లడవులు

ఈ మనసుకు తలపులెన్నొ ట్టిలాట రాగలెన్నొ
ఇటులె దోపుచుండి నరచి ఒటుసం మతి కసి వినక
క్రోసులెన్నొ నడచితినిటు క్రోసుగింక నడిచిపోదు
కోర్కె దీ సంతోషము కోసవలెను నిటులె నడతు

గిరులవెన్నొ యడ్డునిలిచె గిరులనన్ని దాటిపోతి
నదులవెన్నొ యడ్డునిలిచె నదులనన్ని దాటిచనితి
అడవులెన్నొ దారినిలిచె యడవులన్ని దాటితిగద
ఇంకనైన గానరాదె? ఈశ! నీవు నాలయంబు

ఏమిజరిగె నా మనసున ఉటులనయ్యె చిత్రగముగను
కోర్కెలన్ని దీరినటుల కోర్కెలన్నియును సరించె
కామములన్నియు నశించె కార్యమేదొ గలిగినటుల
నిన్ను జూచినటు నటించు నిజము? చెపుమ? యంతయునిది

కాఱుమబ్బు పొరలలోన కాంతిరేఖ జూచుచుంటి
చిక్కనైన చీకటులను దీపకాంతి జూచుచుంటి
అణువణువున చిత్రముగను నిన్ను జూచుచుంటి స్వామి
నేను తీపమునను గలను? విశ్వయము దెలుపలేను.

నీదు తప్పు లెంచవేమి ?

నీదుతప్పు లెంచవేమి? నీ నడతల మార్చుకొనవు
ప్రభుని తప్పులెంచువేల? విభునినింద జేతువేల?

నిశ్చలముగ మనసునిలిపి నిండుప్రేమ నిలిచినావ?
నిర్మలముగ మదినిదలచి నీదుస్వామి దలచినావ?
నోటస్వామి యని పలికెదు నెటకో మనసు నంపుచుందు
ఇదియభక్తి? కాదు కాదు - నిది చపలము వికృతమగును

లోకచింత నాదిలితినని లోలత పలికెదవు నెపుడు
కోర్కెలపయి పెనుగులాట కూర్మి నిలుపదొక్క క్షణము
క్షణము మౌనమూనపుకద మనసులోని కదలికలను
కోర్కెలెన్ని కోరికోరి కొండలెన్ని యెక్కెదవి?

ఎంతమంది మానవులతొ నెంతచిత్ర స్నేహమిలను
మాటలెన్ని పలికెదవిల మధువులెన్ని నొలుకుచుందు
పరులమనసు నొచ్చునటుల పరుషపదము లెన్నిపలికి
కంటనీరు గార్చునటుల గాలిచిచ్చు పెట్టెదవిల

చీమచిట్టుకుమని గతించిన చిరిపివేళ నెందుచేత?
పాముజూచి వెలవునంది పారిపోదు వెందుచేత?
పక్షిపైని ప్రాణముండ పరగ మంచె నెక్కితివిల
ఇన్నియాశలుంచుకొనుచు విభునిజేర గోరదగున?

అవును స్వామి నాదెతప్పు ఆత్మపలుకుమాట నిజము
నిశ్చలముగ నిన్ను దలచి నియమమైన గొలువలేదు
కోరికలతొ యాచనలతొ కుందుచుంటిలోకమందు
నిందలాడ తప్పునాదె నిలిచితిని రక్ష నిమ్ము

నాకెవరును లేరు జగతి

నాకెవరును లేరు జగతి నాదు కష్టముల హరింప
నే నెవరికి గాను జూడు। నిన్నేకనినె నమ్మితిలను

ఎవ్వరెవరో చుట్టములట యెవ్వరెవరో బంధువులట
చూడన త్తు బందతీను చిత్రముగగ। చోద్యముగద।
ఎవరికెవరు చుట్టములిల? యెంత చిత్ర స్నేహ రీతి
నే నెవరిని దరికి జేర నిన్ను దప్ప నన్నను గద

బంధువులట నుంచ నిమ్ము బ్రతుకెల్లలను చిత్రము గద
నెట్టులేమి? బ్రతుకుటేమి, గిట్టుటేమి చోద్యముగను
అంతలోనె యెన్ని యాహ లెన్ని యాస లెన్ని కథలు?
శాంతి తాను జూపగానగు శాంతి యెగుల నేలరాయు

జగతి స్నేహ నీరసములు క్షణము క్షణము మార్పునొందు
అంతలోనె యూడి పోడి యలరు సుఖము లనుభవించు।
అంతలోనె రోష శోక నుగ్ని శిఖల వ్యథల నొందు
ఈ విచిత్ర ప్రకృతులను నే మనుచును నుదిదలంతు?

బ్రతుకు జగతి చిత్రము గద। బ్రతికి సుఖము లొందవాల
అడుగడుగున వేదన గద। ఆరయ వ్యథలె ప్రతి జీవికి।
సుఖముల కయి బరితపించు సుఖము చేరి కలద దవల
గాయపడిన లేడివలెను కలగి యసువు లొడుదుచుండు।

జగతి యొక్క మమతలన్ని సర్వము త్యజియించితింక
నే నెవరికి దాపుజేర నీ పదముల నమ్మినాడ।
వేదనలతో నీ కొఱకయి వ్యథను జెందు కలహంసను
విమము। హంసగాన మిదిగో। వేగ పరమహంస గలుపు

ఏ భగవతి చేతిచలువో!

ఏ భగవతి చేతి చలువో। యే పరముని తీపి చూపో।
ఈ జన్మమున నాదు కోర్కె యీ విధముగ సఫలమాయె।

తనువు నంత తేజమొచ్చె కనులయందు కాంతి హెచ్చె
మదిని గలుగు చిక్కులింక మాసి క్రొత్త దనము వచ్చె।
గత దినముల నాటి దుఃఖము కానరాదు ఎటు జరిగెనో।
పూవు వలెను విరిసి నేను పులకరించు టెందుల కిటు?

నాది యనెడి భావములిక నాశమొందె నాదుమదిని
'నాదు లేదు' అనెడి మార్గ నవ్య పథము దొరికె నాకు।
చిరకాలపు ఋణ దీపమువలె క్రొత్త కాంతి గోచరించె
ఇట్టి త్యాగ సమ్మోహనము ఎట్టి దీపదూత చలువో,

నిత్య రహిత సుఖము నందు నిలిసించి బహు విధముల
భక్తి యనెడి పవిత్ర దివ్య పథము నేడు కావించె।
స్వచ్ఛ విమల గంగవోలె సత్యమైన బలము దొరికె
భక్తి యనెడి మధురభావము రక్తి మీర నిచ్చిరెవరో?

కోరికలను కొసలు తెగెను క్రోధమెల్ల దూరమేగె
శ్రీ పదములు పట్టి నాదు మనసిపుడు లొంగె సుందరముగ।
ఇంద్రియములు మెలగెను చంద్రకాంతి సోనలవలె
పాలమీద మీగడవలె భక్తి పెక్కుటొరె నేడు।

విమలమైన నాదు మదిని వింత స్పందనలు గలుగును
జగతి పైని జగతి కర్త జాగృతులలో రక్తి లేదు।
పరమ పురుష! నీదు భక్తి సగవశించి దప్పితి స్పృహ।
చిత్తమందు కరుణ దలచి శ్రీ పదముల జేర్చుకొనుము।

ఇదియే చివరి మాట స్వామీ!

ఇదియె చివరి మాట స్వామి। ఇదియె చివరి పాట స్వామి।
మాటమంతి యుండదు యిక మనసు నిన్ను స్వీకరించి।

కదలలేను మెదలలేను వెదు[illegible]
నీదు దారి నీ స్థలము నిలిచి [illegible]
చేతుల నిటు [illegible]
కనికరించి యిప్పుడైన గాన వేగ [illegible]।

కనులయందు పొరలు క్రమ్మె [illegible]
కనికరించి యిరుగు పొరుగు [illegible]
లోకమంత నిజముగను నీరువోలె [illegible]
నేడా రేపో। నాదు యాత్ర। [illegible] తెలుపుమంటి।

పలుక మాట వినగరాదు బ్రద్దలయ్యె చెవుల [illegible]
అరచి యరచి బంధుజనులు [illegible] చంద్రు
చెవులయందు [illegible] చెలగు [illegible] ధ్వనులు
సన్ననైన మురళి వినగ జాలను విర జన్మనందు।

ఆకలెప్పుడో దాహమెప్పుడో। ఇదియు సరిగ తెలుపలేను।
నిదుర నెప్పుడు పోవగలనో నిజము నాకు తెలియదు గద।
గత దినముల స్మృతులు నన్ను గలచివేయు పరమ పురుష।
జరామరణ శోకములను జాగృతినయి దెలియు చుంటి।

తెలుపుటకిక నేమిలేదు। తెలిసె తండ్రి। తెలుపు నాకు।
కనగలేను వినగలేను విసిగించలేను [illegible]।
ఇంక నిన్ను పిలువను మరి యింక నిన్ను దలపను మది।
మరల జన్మమివ్వబోకు। మరల నిటుల వ్యధల నీకు।

వరము లడిగి వ్యధనుజేయు

వరములడిగి వ్యథనుజేయ, వాంఛలడిగి క్రుంగదీయ,
వీలుపడకుండ నన్ను ధరను నీలబూదిజేసి గలుపు,

అంబరమున తారవోలె వెలుగుకోర్కె లేదు స్వామి,
చుక్కలందు చంద్రునివలె చొక్క నాకు శక్తి లేదు,
దివ్యకిరణ మండలమున దీప్తినవగ శక్తి లేదు,
నన్నుధరణి జన్మనీక నాదు త్రోవ మాపివేయి,

వరము లిత్తువేమొ నీవు వరముల మతి నేమగుదును?
నుత్తనగుదు నుత్సవమున మదముచెంది వ్యవహరింతు,
కన్నుమిన్ను గానకుండ కఠినమనను నయ్యెదనిక,
మొదలికొత్త భ్రష్టుడనయి మోముద్రాల బనులనవ్వ,

లోకనాథ, తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంతి సుఖములంతి కూర్మిమోద నుండలేదె
నేను సుఖము లందగలన? నీవరముల తీవసంధి?
వరములేల విశ్వభర్త, వచనమిమ్ము కరుణద్రోవ

తనుట వినుట కాదు స్వామి, గలిగినమది యనుభవములు
పొందుచుంటి కావున నిటు కోరుచుంటి యెదురువిడిచి
వరములొద్దు, కోర్కెలొద్దు వరుసలెన్నొ కలుపబోకు
నీవెనాకు వరసనావి నీవెనాకు దిక్కుమొక్క

వారసుడవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంటి
పంచభూతములను గలుపు వరగ నాకు జన్మనీకు
నాదునాత్మ వినుల సుమము నవవిధులుగ స్వీకరింపు

ఇంతట నిక యిూ కథసరి!

ఇంతట నిక యీ కథ సరి। ఇట్టి నేను గనలేద మతి
ఇంతటనిక యీ మోఅసరి। ఇంక విన్న బిలువను మతి

ఒక యిప్పన జగతిలోని యార్తి వ్యథలు వినగ నగును
అటుపయి పున నిన్ను జేర నార్త ఘోష వినగ వచ్చు
ఇంట బయట చీకటిగద। యింటను బ్రదుకు బరువు గాగ
బ్రతుకలేక బ్రదుకు చుంటి బ్రదుకు బరువు భారమనగ

అన్న వస్త్రములను బొంద నలమటించవలెను యింటను
నిలువ నీడ కొరకు వెదకి నింగి క్రింద బొరలవలెను
ద్రవ్య హీనులను గ్రుడ్డి గవ్వ చులుక జేయుదురు గద
ఏమి సృష్టి స్వామి! నీదు ఈ ప్రపంచ చిత్ర రచన!

పరుల దుఃఖములను జూచి పలు విధముల మది కృశించు
ఒకరి కంట నీరు జూచి నాదు కనులు చెమ్మగిల్లు
లేమి జూచి లోకమందు లేమి నాదు మరచి పోదు
ఏమి చేయలేక నేను ఇలను ముఖము దాచుకుందు

జీవకోటి వ్యథలు జూచి జీవ మేలయించు రోదు
ఏల యిటుల వికృతులను వెలయజేసి తీపుదమివి!
ఇలను జూదజాల బ్రతికి ధరను శాంతి బొందజాల
ఆర్తుల నిటు గావు స్వామి నాదరింపు ప్రాణుల నిటు

ఇదిగో చిక్కి శల్యమైతి ఇదిగో నేను బోవుచుంటి
నాదు బ్రదుకు వేదనలతో నలిగి ముడతలాయె గనుము
నాయుసు పుల నోమలుచుంటి। నాదు వ్యథలు ధన్యమనగ
నీవె జగతి నిలిచి మురియు నీదు చిత్ర నాటకమున

తెలుపన దిక యేమి లేదు !

తెలుపన దిక యేమిలేదు తెలియదని విన్నవింప
వివరముగను నా కథను విశదముగను దెలిపితి కద

లోకమందు నెవరులేరు। లోకు లెవరు నాకు గారు
ఆత్మజనుడు నీవె నాకు నంచు దోసిలొగ్గితినిటు
కథను దెలిపి చిట్టి పలుకు కరుణ గలుగ గావమంటి
పుష్పదళము చేర్చి పేర్చి పూలమాల గట్టినటుల

నీదు నామ స్మరణ దప్ప లేదొక పని వేఱు నాకు
నీదు కరుణ కోటి పలుకు నిరతము నీదె నా పనియని
ఇంక నెటుల విశద పఱతు! నిది పలుకనె దెలుపలేద?
తనర పూస పూస గ్రుచ్చి దారమునకు జేర్చినటుల।

నీయనంత గుణగణముల నిత్యము నిటుగాదెదనని
వినుమ జేరుసంత పలుకు నిదురబోవ ననుచు నీకు
ఎన్నిమార్లు వినతి జేసి వినయ మొప్ప దెలిపితి గద।
పాపనోరిని జేర్చ తల్లి పలుకు పాట నేర్పినటుల।

పాతపాట పాడ జాల। పాత పలుకు పలుక జాల।
పాత కథల దెలుప జాల పరవశింప నీవు నేమ।
నా మనసున యేమిగలదొ నియమము మీర దెలిపి తెపురా।
చెప్ప జెప్ప విసుగుబుట్టె చెవిటివాడ వేమొ స్వామి।

మరల దెలుపుచుంటి స్వామి। మదిని గలుగు వాంఛ యేమొ
ఇంద్ర పదవి సుఖము లొద్దు చంద్రకాంతి సుప్తు లొద్దు।
మరల మరల జన్మ నీకు మరల మరల వ్యధల నీకు
అసలు నేను లేక నీలొ నంతరింతజేయు స్వామి।

దివిజ మేఘ జలధి నుండి

దివిజ మేఘ జలధినుండి భువికిరాలు బిందువునుగ।
పుడమి తల్లి వేదనలను పులకరింప నేగు చుంటి।

స్వచ్ఛ శుభ్రకాంతి తోడ సత్యదేవ కాంతవోలె
దేవసుతుని దృష్టివోలె భువనమునటు నేగు చుంటి।
ఆదిదేవు కరుణ జూపు సభయ హస్త ముద్రవోలె
విశ్వ విభుని దూత వలెను వేగ నేను పోవుచుంటి।

ధరణి పీటవారి స్వామి దయను వేడ దోసిలొగ్గి
ఆర్తిని విని ప్రభువు పంపునంది తరలి పోవు చుంటి।
స్నిగ్ధ ముగ్ధ ధవళ శ్వేత శ్రీలు సిరియు బాలవలెను
అతి వయ్యార మొలకజేయు అప్సరసగ నేగుచుంటి।

పుడమిపైని వ్రాలి భువిని పూర్ణతేజముగను జేసి
సస్య శుభద పథము జూపి నవ నిధులను నింపితి గద।
సకల జీవ రాసి మిగుల సంతసింప ముదము నొంద
శిలల గిరుల కడిగి కడిగి వలపు దెలుపు జేసితి కద।

కుసుమములకు దానినిచ్చి కూర్మి రసము ఫలములకిడి
చిగురుల కతి క్రొమ్మెరుగుల చిగురులంద జేసితి కద।
విశ్వమంత మంగళమయి వేల దీపములు వెలుగగ
బాష్పమునగు నాదు కమల హర్ష బాష్పములు వాలికెను।

నేను నేడు లేను భువిని నే గలిగిన రూపు లేదు।
అఖిలలోక సుఖము కొరకు ఆత్మ సమర్పణము జేసి
వరుల శాంతిలోనె సర్వ ఫలముల చవిగాంచితి నిటు।
ఇటులె నన్ను సృజనజేయు యింకనెన్ని జన్మలైన।

ఏ స్థలమున నీవుగలవో!

ఏ స్థలమున నీవు గలవో యాస్థలమున నేను జేరి
నీదు పాదములను గలసి నీపదముల సేవజేతు

నీలి మేఘములను నీవు నిలచియుంట జూచి నేను
వనమయూరినయి నటనను నొనరసేయు చుంటిగద
నాదురూపు, నృత్యగీతి నాట్యరీతి నచ్చెనుగద
నాదుభక్తి నీకు దెలియు నచ్చెకటుల యుంటివసి ప్రభు

మనములోను మధుపగణము సూక్ష్మముగను నిండ జూచి
భ్రమరమునయి తూలి భక్తి గానగీతి పాడుచుంటి
నాదుభక్తి గీతినచ్చి నవపులకలు గలిగెన మది?
పులకరింపు గలిగినదని ఎవ్వు దెలుపు చున్నది పర

మధువసంత ఋతువునందు మదనుడవయి యుంట జూచి
కోయిలనయి మధువనమున కుహూకుహూ యని కూయుచుంటి
నాకుహూ కుహూ స్వరములందు పవరశములు విరిసెన ప్రభు
నిలువకేమి, నవచిగురుల విందు నివ్వ కలుగంపగ

నేను నీకు సేవకుడను, నీవు నాదు స్వామివయ్య
అగ్నిహోత్రమునకు దర్భ యాజ్యములను ప్రోవుజేతు
మోత బరువులన్ని నేను మోసిసేవ జేసెదనిక
ఉండమన్న చోట నుండి యాగములు జేయుచుందు

ఓంకారము స్వామి నీవు ఒక్కనాడు వేరయితివి
నీపదరజకణము నేను నీయఖండ లేఖనేను
నిను విడుచుట సంభవించె నేనెఱుగను శాపమేమొ
నిన్ను కలిసిపోవుట యిక నిజము నాదు లక్ష్యము ప్రభు.

ఎన్ని జన్మ లైన గాని/

ఎన్ని జన్మలైనగాని యీ భూమిలో సృజియింపుము
పుణ్యభూమి భారతిలో — పుట్టి గిట్టు నటుల జేయు

ఈ దేశపు సంస్కృతిలో నే సువర్ణ జ్యోతి గలదో
నా మనసున చీకటులను నలుదెసలకు జెదర జేయు
మణి మంటపమందు దీపమాలవోలె భాసిల్లును
శాంతి నిచ్చు నీ సంస్కృతి సంస్కారము నెటుల మరతు

ఈ దేశపు మునులు ఋషులు యే స్వర్గపు దేవగురులొ
యాజుష మంత్రములు నన్ను నపుడె దేవతుల్య జేసె
మనిషిని మాధవుగ జేయు మంత్ర మెటుల గనుగొనిరో
భక్తి మీర స్తుతుల జేసి ప్రణతులిడుదు మొక్కరిల్లి

ఈ దేశపు కవి కల్పన యే భువనమునందు గలదు
మందమందపు గొల్ల వలెను మనుజాల నందతిని మలుపు
సత్యము శివ సుందరములు సౌందర్యము అడుగడుగున
విశ్వ విభుని జేతియిలమ విమలదారు లమరించిరి

ఈ దేశపు చతురశిల్పి యేవిరించి సహపాఠియొ
వెన్నపూస పిసికి నటుల వన్నె జేసె నల్లరాళ్ళ
అపు రూపపు శిల్పములను నడుగడుగున వెలయ జేసి
భువిని దివిగ జేసిన నా పూజ్య శిల్పులను స్మరింతు

విశ్వ విభూ! వినుము నాదు విన్నప మొకటాలకింపు
నీదు సేవ మాతృసేవ భేద మేమి లేదు గాదా
స్నిగ్ధ మాతృ వదనమున శ్రీతిలకము నీవెగాద
జన్మభూమి జేరి గొలుతు చలియింపక భక్తి మీర

విజయ మంగళమును గూర్చు!

విజయ మంగళమును గూర్చు విశ్వ జనుల కందరికిని
ఉన్నత పథమును నడుచు నూహ గలుగ జేయు స్వామి

విశాల స్వచ్ఛ శ్రీ కరమగు నమల పూర్ణ హృదయ మిచ్చి
జ్ఞాన పథము నందు నడచు జాగృతులను గలుగజేయు
లేమి హింస పీడ లింక లేశమైన మిగులకుండ
నీదు బిడ్డలైన మాకు నిత్య సుఖము గలుగజేయు

ఉత్తమ మగు లక్ష్యములను ఉన్నతాశయముల నంద
విడువని దృఢ దీక్ష గలిగి మెలయునటుల దీవెనిమ్ము
శూన్య హీన భేదభావ మలముల నుండి దరిని జేర్చు
పూర్ణమానవులుగ మమ్ము పొసగజేయు పూర్ణపురుష

మనుజకోటి కంతటికిని నూతన కాంతి సుఖము నిచ్చి
జీవన శివ పథమునందు జీవితమును నడుపు నటుల
సహన సత్య ధర్మ నిరత మంతరింప నీప్సితమిసి
స్వర్గసీమ జేయు మిలను సర్వజనులు సంతసింప

సత్యము శివ సుందరములు సర్వ సృష్టి నిలుచు నటుల
నిత్య సత్య సదా ప్రేమ నిర్మలముగ దెలియు నటుల
అజ్ఞానమహా ము దొలచి యంధతమస మపహరించి
పావన మగు మార్గములను పథము జేర దారి చూపు

నీదు బిడ్డలము ప్రియులము నిర్మల మగు వేడికోలు
నీయనంత దివ్యశక్తి నిజము దెలియ కరుణ జూపు
ఘని దివిగ జేసి మమ్ము పూర్ణమానవులుగ దిద్దు
విజయ మంగళమును గూర్చు విశ్వజనులు మోదమంద

విషయ సూచిక



ప్రతులకు

పి. దుర్గారావు, యం.ఏ.,యల్

చెఱుకుపల్లి పోస్టు, (వయా) నక్రేకల్

నల్లగొండ తాలూకా నల్లగొండ జిల్లా

అక్కటులను గలంగజేసి

అక్కటులను గలంగజేసి యింక నన్ను వ్యధ నలపకు
చక్కగను జేరదీసి సఖునివలెను బ్రోవరాద

నిన్ను జేరగోరుచుందు విన్నపముల వినవదేల
ఎన్నొ ప్రశ్నలేసి నన్ను వెనుకజూచి జూచెదేల
చాలు చాలు నీడబోటు సరసములిక నువుజేయు
త్రిప్పుజాడలెన్నొ జెప్పి తిరుగవెడల మనెదవేల

ఎన్నొ దూర దేశములకు నేగి తిరిగివచ్చితిమి
రక్తసిక్తమాయె స్వామి ముళ్ళు పదము లొత్తుకొనగ
అన్ని దినములను గంటి యింక నాదు దిగులు దీర్చ
ప్రేమ చూపలేవేమి ప్రియములెన్నొ దెలుపవేమి

పూవువోలె పరిమళించి పూకరింపు మనెదవేల
రెండునాళ్ళ ముచ్చటగద యెంతి దాలి చూపుటగద
నలుగురు ననుజూచి నవ్వుబాటు సేయుకొనక
నన్ను జేరదీయుమింక నాదు మనసు పల్లవింప

సన్నగనను చేయిజేసి చిన్నచూపు జూడబోకు
నిన్ను జేరిపోవ కొంటె నన్నుతియుదె విన్నపమదె
అలసటలను దీర్చబోకు నలసిపోతి నెప్పుడో స్వామి
మాటలయిటు ద్రొద్దుబుచ్చ మదిని చింత పెంపనీక

నాదు కోర్కె లేవిలేవు నాదు ఆశ లేమిలేవు
మాటమంతి కరువుజేసి మనసులను ద్రోయబోకు
సుఖము శాంతి గలుగజేసి శోకమెలను వేయిసేయు
అంజలిదె స్వామి నీకు నాదరించు శీఘ్రముగను

చందమామ వెన్నెలవలె!

చందమామ వెన్నెలవలె చయ్యన నను బ్రోవరాద
మినుకు మినుకు తారలవలె మిలమిల మెఱసెద వదేల,

నీదు నిండు నెమ్మొగమును నిర్మలముగ జూడదలచి
తెల్లనైన వలువదాల్చి యల్లన నిట వేచియుండ
శశి విశాల పూర్ణబింబ తారజ్యోతి జూపవు గద
నిరియు చంద్రు హీనకాంతి నిరియు లేలలేల స్వామి

నీదు దివ్యకాంతి జూడ నిక్కముగను తపనజేసి
నవ్య నృత్య కర్త యగు ధన్యకేకి వలెను నుంటి
జల సమృద్ధ శ్వేత నీల జలదపటలి జూపవు గద
జల విహీన ధవళ కాంతి సరళ మేఘమేల స్వామి,

నీదు చిత్త సత్యములను నిత్యము నిల స్మరణజేసి
శ్వేతవర్ణ కాంతులీను శ్రీ పద్మము వలెను నుంటి
స్వర్ణారుణ దీప్త లోచను సప్తరథుని జూపవు గద
శుభ్ర ధవళ చంద్రబింబ సొబగులేల స్వామి నాకు,

కోటి మదనతేజ నీదు గుణములు నిటు స్మరణజేసి
గోకులమున రాధవోలె క్రుంగి యెదురు జూచుచుంటి
మోహన మగు దివ్య మధుర మురళి పాట పాడ వేమి,
వరగ నిమున సుఖము లొసగు పల్లెపాట లేల స్వామి,

ఒకటి యడుగ లోకనాథ యొకటి యిత్తువేల నాకు,
మర్త్యతలచి గమ్యములను మాయ లెన్నొ జేతువేల,
నిన్న నేడ నీదు కరుణ నిత్య శక్తి వదలజాల
నీదు మనసు కలుగు నటుల నిన్నె మదిని దలచుచుందు

చంద్రకాంతు లెందుకని?

చంద్రకాంతు లెందుకూ—ప్రసన్న భాష లెందుకూ?
ప్రభువియోగ తాపమునకు బరితపించు నా మదికి

రాజహంస విపినమందు నాడు దగుడు హంస నీడనుండు
సతినగు నను విడిచి చనియె వచ్చునా ప్రియుడు నేడు
అతనికోరి ఆకలివిడి యాతనమును బాపు నాకు
మధుర భాషలెందుకూ—ఈ—మందహాస మెందుకూ?

నాటినుండి నేటివరకు నా మనసున శాంతిలేదు
నిదురలేదు నీడలేదు చెదురు కురుల దువ్వలేదు
మలిన వస్త్రములు ధరించి మలభూమున నున్న నాకు
మదనగీత మెందుకూ—ఈ—మధు వసంత మెందుకూ?

ప్రళయమయ్యె నాడు హృదిని పెనుబాధగ సంఘాన వీచె
పతివిజాడ కొఱకు క్షణము బ్రదుకలేను నిజము పలుక
అటుపోటు నలజగోడ బర్దమగు నాదు మదికి
శాంతిగీత మెందుకూ—ప్ర—సాదనాద మెందుకూ?

మనసు చెదిరి మాటరాక మౌనముద్ర దాల్చి నేను
గాలికెగురు ధూళివలెను తూలిసోలి పడుచుమింట
ఆశలన్ని మాసి దీపమారిపోవు వేళలందు
ప్రేమగీత మెందుకూ—ఈ—ప్రియవిలాప మెందుకూ?

హంసదెలుపు నాత్మవిభుకు నలదు నాదు వర్తతీట
ప్రభువు వచ్చువఱకు నేను బ్రదుగనేమొ పుడమిపైని
'నీ కొఱకయి యెదురుజూచి నిరతము మది బరితపించి
అసువు'లిడిచె ననుచు జెపుమ యతని శాంతినొందు మనుమ

• య

ఇంతియేన నా వినతులు ?

ఇంతియేన నావినతులు? అంతియేన నీ మౌనము?
ఇదియువింతె, అదియునంతె, యేనాటికిది యంతమగునో,

చింతలన్నియొదిలి నీదు చింతలందు మునిగిపోతి,
పగలువెనుక రాత్రి జరుగు వరుస రాత్రివెనుక పగలు,
ఇటుల గడచిపోవుచుండె నెన్నొ వర్షములు గడచెను
చింతమాన నెందుచేత, వంతమాన్ప నెందుచేత?

పగలు రాత్రి యొక్కరీతిఁ జరగుచుండు నేల యిటుల?
రాత్రి పగలు నీదు చింత రతిమునుగుట వలననేమొ?
పగలురాత్రి యిటులగడువ వరుసమిగులు సమయమెపుడు?
నీదుశక్తిఁ బ్రొద్దుగ్రుంకు నీదుశక్తిఁ దెల్లవారు

తానెక్కడదెపు డుదయమొందు? పద్మమెపుడు వికసమొందు?
చందమామ వెంటతెరలు జగతినిండు నెసమయమొ?
అన్ని మఱచిపోతి స్వామి అంత చిత్రభ్రమణమాయె
నన్ను నేనె మఱచిపోతి నిన్ను గోరి నాటనుంటిని

బ్రమ్మక్కపోయె దేహమంత చూర్ణమాయె నాదుమనసు
నిన్నుగొందు వేదనంతొ నిన్నివేళలు దెచ్చుకొంటి
ఏలవింత జాగురావు? ఇంకనేల ముందువెనుక,
నాతొనమక నీకనేమి పలుపుగలదొ దెలుపరాద?

మనమె మూడువారనంచు మతిని భ్రమలు గలవొ యేమొ
నాటనూర్పి నడతునంచు భ్రాంతినీకు గలిగెనేమొ
భజనలు చేయుదాను నీవిటు మది దలపదగున?
ఇంతదూర మొచ్చితిగద యింక నిన్ను వీడెదనుమ.

వి జ య

కంటిశోక మిందుకనే !

కంటిశోక మిందుకనే కలవరించు టిందుకనే
పతిగ శిలకు మాలవేసి సతిగ మారినందుకే

కుముద చంద్రకాంతి కొఱకు కుమిలి పలవరించినట్ల
విభుని జేరి సంభవింప విరహమొందు చుంటినిగా
రూపుజూపు టెందుకిటుల? రూక్షమొందు టెందుకిటుల?
మూర్ఛవంటి దెబ్బదప్ప మునిగిదేలు టిందుకే

నీరులేని కొలనులోని నీరసమగు మీనమట్ల
ప్రభు వియోగ తాపమునను పరితపించు చుంటినిగా
తాళిగట్టు టెందుకిటుల తరలిపోవు టెందుకిటుల
పీడమీటి శోకగ్ని నీధిబాదు టిందులకే

పరువమంత మానమందు మాసిపూలు అతలికటుల
ప్రభు సమైక్యవాంఛగూడి పరితపించుచుంటినిగా
వస్త్రపరుల వేసి నేడు సరసమంత టెందుకిటుల?
మలిన వస్త్రములను దాల్చి మదిరపించు టిందులకే

పుడమి మేఘ జలలకొఱకు బీటవారి నట్ల నేను
ప్రభుని హృదిని మోముజేర్చ పరవశమగు చుంటినిగా
కరగ్రహణముజేసి నన్ను కరుణజూడ వెందుకిటుల?
దీనముగను దిశలజూచి దిగులుజెందు టిందుకే

తలచి తలచి లోకమంత తర్కనెత్తి నన్ను జూచి
శిలను పతిగ స్వీకరించి సిరుల నేమి బొందెననుచు
వారి పలుకు సహ్యరోచి పరుని విన్నవలచి శిటుల
శిలవుకాదు దివ్యపురుష శ్రీపతివని ఋజువు చెప్పు

కాగలదేదో కాకపోదు !

కాగలదేదో కాకపోదు రాగలదేదో రాకపోదు
ఇంత వంతమేలస్వామి యిలనువేల్పు వీవెకాదె?

ఎన్న దుఃఖమని దలచుచు ఎదభరించని రూపుగాల్ప
నే గలనని యనుచు నాతో నిలిచివీర మాడెదవిక
దాష్టకొల్చి మోకరిల్లి దయను బ్రోవుమని యడుగగ
చేయిత్రిప్పి మోముత్రిప్పి చరచర యెటో వెడలెదుగద

లోకకర్మ జలధియందు వికలుతనయి నే తపింప
'తరణి యిదిగో' 'దరులు యివిగో' 'దరిని జేర్తు' నని బలికెదు
నిజమిదికద యనిదలంచి నీ కొఱకయి కరము జాప
'ఇటులెరమ్మ' 'రమ్మ'టంచు నిష్ట జారిపోయెదవెటో

'సకలమి మాయ' యనదునేను పూర్ణచింత నందియుంటి
'భయములేదు 'లే' దటంచు భద్రముగను బలికెదవిటు
'పరికద' యనిదలచి నీదు సారస పదముల భరింప
పాదకలితు యొందుమ్రాదిని పదములెపుడో మాయమగును

దారితప్పి జాలమలచి దైన్యమునను నే కృశింప
పదిలముగను కలిసి నన్ను 'పథము జేర్తు' నని బలికెదు
కొంత దూరమొచ్చి నాతో 'వంతమాను' మనుచు బలికి
వెడలిపోవ తిరిగి మరల వెనుకటి దారులంతె వత్తు

మాలనీకిగో విచ్చదుంటి సుదిని ప్రేమ వెల్లువనగ
స్వీకరింపు లేదయంక చింపి జనిచి ధూళిగలుపు
అంతెకాని యుంతులేని యలసటలను జేయబోకు
చేతులెత్తి మ్రొక్కుచుంటి చేరదీసి దీవెనిమ్ము

బంధములను విడగజేయుము

బంధములను విడగజేయు బాంధవుడని దలచితి నిను
బంధములను జిక్కితినిదె భవమునందు బందినైతి

రాత్రిపవలు గడచిపోవు రయమున నిల దినములన్ని
కాలగమన మె… టుల గడచిపోవు శాంతిలేక
నేనుగూడ కాలమునుంటి విరసధులగు దినములవలె
శోక మొలుకుచుంటి కంటి చుక్క లొక్కటొకటి రాల

కడలి అలల తరగలేల? కడలి క్షణము శాంతిలేక
రుదనజేయునేల నిటుల? వేదనలతో నెవరికొరకు?
అటులయుంటి నేనుగూడ ఆర్తమున ఘోషవలెను
అలసియుంటి బొబ్బలెట్టి 'హా' యని కరుణింపవుగద

నింగితార లేలమెరయు? నిలిచి రాత్రులందులోన
మాసిపోవవేల చెంత రమణి కాంతి నొంది పొంది
శూన్యమందు నటులయుంటి చుక్కలవలె చోద్యముగను
నీదు దారి జూచుచుంటి నిలిచిదారి దీపమువలె

కంటినీటి జాలు లివిగో కడలి గలియ నేగుచుండె
అలసిపోయెను యీ అడుగులు నిను యడవి మృగములన్ని బెదరె
శోకయుక్తనైతి నిదిగో చూడు ప్రేత రూపనైతి
చింత నిన్ను గూడ కట్టు చిత్రమువలె నేనయితిని

నా విషాదగాథ ముగిసి నవ్యజీవ మెపుడు గలుగు?
జగతి బంధనములనుండి జరిగిపోవు టెప్పుడు జరుగు?
ప్రియుడవంచు పిలుచుచుండ ప్రేమమీర రావవేగ
ఒక్కసారి పిలుపు వినుము ఇంకనెపుడు పిలువనస్వామి

అలిగి యేలలిగి పలుకవేమి!

అలిగి యేలలిగి పలుకవేమి, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను తెలిపెదనిక,

ఆటుపోటు అలంవోలె ఆత్మవిధుర, యని పిలిచితి
నా మాటలు వినగరావా, వినియుగూడ మరచెదవా,
అందుకేను మౌనముగను సుందరముగ తెలియజేతు
జలజపత్ర హిమబిందువు జారి కొలను కలయునటుల,

వినుకపోను గాలివలెను ఫెళఫెళమని పిలచితిగద,
దరికిరావా నాయెడ నీకు దయగలుగదు వినియుగూడ
మూగివోలె పలుకులేక మూగసైగ జేసెదనిక
ఉదయపవన వీచికలో ఊగి సుమము విరియునటుల,

భూమికంప మొందినటుల భూమి బ్రద్దలైనయటుల
పిడుగులదర గుండెలవియ పెద్దకేక వేసితిగద,
మాటమంతిలేని నీకు మధురముగను తెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు పాడినటుల,

అగ్నిపర్వతములు పగిలి యాకసమును దాకినటుల
వేదనతో పీకలయి రోదనముల తెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ తెలిపెదనిక
మౌని లోకరీతి నాదిలి మౌనముద్ర దాల్చినటుల,

నరసరక్తి భావతరను వినవేమి స్వామి! నాతో
ఎడయె నాకు సుదినమందు నేకమగుదు విస్మయిరొంది
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట ఖాయము
అదియె మన నేమమియెను. అలుకలేల మౌనమగునా,

ఖమాజ

తరలిపోకుమ నన్ను బాసి

తఱలిపోకు నన్ను బాసి తావికందరో జూడు
మఱచిపోకు నన్నువదలి మధురఫలము ఋతులజాడు

భజనచేయ చేతగాదు, భక్తిపాట గీరిలేదు
పాటపాడి యాటయాడి వలపరింప జేయలేను
మోమునెత్తి యెటులనీకు ముద్దుమాట పలుకదలతు
నీదునామముల దలచుచు నీలివెరల గాటుకుంటి

పూవులెన్నొ దెచ్చి నిన్ను బూజసేయ సిగ్గులగును
మాలనెడద నువేయ నాదు మదిని యేదో వెఱపులగును
మోమునెత్తి యెటులనీకు ముద్దుమాట పలుకదలతు?
నీ యెదుటను నిలువజాల నీదుచాటు నుండదలతు

మనసులోని భావములను నుదిటి కలచునటుల నీకు
పాటలందు పదములందు బలుక నాదు దెలివిలేదు
నామనసును దెలిసినీవు నన్ను కలియవత్తు వనుచు
వేచి నాసబడుచునుంటి విదపయేమి జరుగునొకద,

నీదుపేరు నోటబలికి నిన్నుబిలువ నొప్పదు మది
సిగ్గుతెరలు నా మనసున సిరివన్నెల నొలకజేయు
నీవురాగ నేమిజరుగు? నిన్ను బలుకరింప గలన?
మాటరానిపెదవివిప్పి నుదినిమాట దెలుపగలన?

ఇటులనేను బలుకలేను ఎదురునిలిచి ప్రభునితోడ
స్వామివచ్చి 'యేమని' నను బలుకరింప నిటులజేతు
పలుకుపాటలేక స్వామిపదములపయి వ్రాలెదనిక
కంటనీకు లోనుకుండ కనులుమూసి మోమెత్తుదు

శూన్యమైన నా హృదయము

శూన్యమైన నా హృదయము సుడులు రేపి కలచెదవేల,
పాడుబడిన కొంపలోని యుగాల నేల కదిపెద విటు,

ఆకురాలు శిశిరమువలె నాకలిమి నేత్యజించి
మోడువలెను నా మిగిలిన ఘోరశూన్య జీవితమున
మరల చిగురుటాకు తొడగ మమతల మురిపాలతోసి
నవ వసంత రాగములను నా మది పులకింపవేల.

చీకటివలె నా హృదయము చిమ్మ చీకటులను క్రమ్మి
చీకటందు చీకటి యయి చింతజేయు నాదుమదికి
మరల చంద్రరేఖ చూపి మనసు తలపు మార్చవేల,
వెన్నెలలతో నా మనసును వెన్నెలగ చిలికెద విటు,

స్నేహధార ఇంకిపోయి స్నిగ్ధకాంతి తగ్గిపోయి
దీప్తినడగు ప్రమిదలోని దీపకళిక వలెను నుంటి
స్నేహధార లందజేసి స్నిగ్ధకాంతి పులక లిచ్చి
రాగములను మోదములను రంజనముల దేల్చవేల,

అంతులేని మార్గమందు నాశలేని పథికుడనయి
నీదు నామమును స్మరించి నిర్మలముగ పోవుచుండ
తీరములను గలుగజేసి ద్వీపములను సృజనచేసి
తీయని సుఖములను నిచ్చి దీప్తినేల నిచ్చెదవు,

నీదు జ్యోతి గలిసిపోవ నిధులు నాకు లేవ, స్వామి
బంధనముల విడగొట్టేవు బాధ గలుగునేమొ నీకు,
కర్త మోదములను చిలికి యోగలేల జూపెద విటు,
నిన్ను చేర దారిజూపు నీకయి శ్రమచెంది యిటుల.

పతివి నీవు సతిని నేను

పతివినీవు సతిని నేను పగయదేల నీకు నాకు?
కలిసిమాట లాడరాద, నిలిచి పలుకు పలకరాద?

యుగయుగముల ప్రణయము ప్రభు, యుగయుగముల బంధనమిది?
ఇదిగో, సూత్ర మీ ముడులును విధి యఖిలము నీకు దెలియు
ఏలయిటుల దూరమునుగను తలగి తొలగి తిరిగెద విటు?
ఒంటరిగను నోసలి నన్ను నోరచూపు జూడదగున?

ఈ విరహ మదెన్నినాళ్ళు? ఇట్టి శోకమెన్ని నాళ్ళు?
మింటిచుక్క లెన్నొ కాదు కంటిచుక్కలన్ని రాలె
పక్షివోలె యెగురుచుంటి, పరుగులెత్తు మృగము వోలె
చేపవలెను స్థిరములేక చిత్రమాయె నాదు బ్రతుకు.

అలలవలెను నలుగుచుంటి గార్తినన్ను త్రోవమంచు
దాసివలెను బిగుసుకొంటి దాస్యవృత్తి జేయుచును
ప్రేయసివలె బిగుసుకొంటి ప్రియముతోడ రమ్మనుచును
భార్యవలెను ప్రక్కనుండి పరిచరియలు చేయగనుచు.

రావదేల యొక్కసారి, తీవదేల నన్ను కలిసి
కలిసినీవు గడిచి నన్ను దరికరించు కోర్కెలేద?
ఇటుల నన్ను వ్యధనుబరుప యిష్టమైన కార్యమేమొ
విరహబాధ నలగజేయ వేడుకైన చర్యయేమొ,

ముఖమునకుగ నెత్తులెత్తి చోద్యముగను వేలుపటితి.
నీదు మర్మమును దెలిసితి నిజపథమును దెలిసికొంటి
మదిని వెతలు తీర్పు వినుము, హృదిని వెతలు ఘోష వినుము
ప్రళయమైన నాదు మదిని ప్రతి బింబము జూచు కొనుము.

శ్రీలత

భవసముద్ర మీదలేను!

భవసముద్ర మీదలేను భవనబంధ మొదలలేను
భవములోని పాశము నను బట్టియిటుల బందిజేసె

మనిషి నడచు బాటయందు మర్మముగను బయనమైతి
అడుగడుగున దుఃఖమేదొ అరుగుదెంచి చుట్టివేయు
సుఖము దూరముగను నిల్చి సున్నితముగ సైగజేయు
దరికిజేర దూరమేగి జరిగి నన్ను చింతబెట్టు

నడకచేయు యాత్రయందు నడిచినడిచి వెనుకబడితి
అంతుగాని యాతనలతో యాత్ర ముగియదెందుచేత?
గుడులు గోపురములు అవిగో గోచరించి మురియజేయు
అంతలోనె చిత్రరీతి నగుపడకనె మాయమగును

ఈ నడచు మార్గమందు చీకటిపడువఱకు బోతి
వెలుగుకిరణ మందుకొనగ విసుగులేక పయనమైతి
కాంత వర్ణ కుటి యది యదె చల్లగ మదిగోచరించు
నడచుచున్నకొలది జరిగి నను దూరము జేయుచుండు.

నీటిలోని చేపవలెను నిలువక నెట యీదులాడి
చేతులవిసెగాని దరికి జేరలేక నిష్ఫలునైతి
ఆవలిదరి యగపడునదె ఆత్మవిభుడు గనపడునదె
దరికి జేరుచున్నకొలది దరులు జరిగి దూరమగును

ఇటుల యాశ లెందుకేల? యీ ప్రయాణ లెందుకిటుల?
నరుడు బొందు నాశలవిల నరుడు భ్రమయు లెందు కిటుల?
నరుని పిచ్చివాని జేసి నటుడు నలువురిల మెప్పె?
ఈలీలల యంతమాపి నిలయమొసగి కరుణగావు.

రాత్రివేళ ప్రొద్దు బోయెను

రాత్రివేళ ప్రొద్దు [illegible]యె [illegible] స్వామి?
ఇటుల [illegible] గూర్చి పిడుగాడు, పాడినాడు।

సంధ్య వెలుగు [illegible] జగము
మాటుమణగె [illegible] యొ్య దలన [illegible]
దీపముంట [illegible] వెలెను జూచుచుంటి?
నీడ వెలెసి [illegible] హృదయము [illegible] గొనవ?

రాత్రియం [illegible] ఉపిసి [illegible] గుల మధ్య
తెల్లనైన [illegible] విటసె
వెచ్చనైన [illegible] తో [illegible]రియు [illegible]ల
కలిసి మెలిసి [illegible] సాగె గంగ యమున ధారలవలె

నల్లనై [illegible] తెల్ల [illegible] మోముజూచి
జలజపత్రి [illegible] చను [illegible] భ్రమరము లల
అధరము [illegible] మధుర [illegible] గనుగొని
భయము [illegible] బాధ [illegible] దేమి తెలియు?

తెల్ల [illegible] తెలియక [illegible] నిదుర [illegible]
నీలి [illegible] నిట్టలమగు నేల పైని
నల్ల [illegible] మాడు నెపలి వచ్చి
కలుప [illegible] సాగె నేమి చెలుదు?

ఇటు [illegible] మునను వ్యథను జేయ కింకమీద?
నల్లనైన [illegible] జూచి నివ్వెదనని దలతు వేమొ?
నవ్వను ప్రభు [illegible] జూచి నాదు భాగ్యమని దలిచెద?
నెలుపె నాకు నచ్చుస్వామి? ననరంగుల వెలుగు అందు।

జ్యోతి నేల విడిచితివిటుం ?

జ్యోతి నేల విడిచితి విటు, జ్వాల నేల విడిచితి వటు,
నంత వెలుగశ్లేని నీకు యింత గర్వమెందులకిక,

నాడు ప్రభుని శుద్ధబ్రహ్మ సవ్యతేజ మొలికితివిగ
ఇపటు గలవు నారిపోవు నల్పదీపకళిక వోలె
నాడు సుప్తి యమరసుఖము నేడు దుఃఖ యమభవములు
ఇంతనైన విశ్వవిభుని సంకలేక భజనసేయు,

ఒనర నాడు వేదమందు ఓంకారము వలె వెలిగితి
పల్లెప్రజలు పాడు మోటు పదమువోలె నేడుగలవు,
నాటి నిత్యసుఖముతోడ నేటి స్వల్పసుఖము గనుము
కంటినీరు గార్తువేల, కమలనాథు నాశ్రయింపు,

నాడు ఋషులు ప్రభుని దలచు నవకవనము వోలెను గలవు
అరయ నేడు పామరజన యశ్లీలము వలెనుగలవు
శుచి మలినపు తారతమ్య చోద్యము లివి దెలిసెదుగద,
అహము నిన్ను వింతసేసె నహంకారమును హరిభజింపు

సుఖములవలెం నాశచేత శుభునిపదము లొదిలితివిటు
సుఖము దొరుకదాయె నీకు దుఃఖములలొ తగులుకొంటి
సుఖము దుఃఖ పాప పుణ్య సుడులనుండి దరికిరాక
వలనుబడిన చేపవోలె వగచి యెగిరిపడుదువేల,

అహము విడిచి నమ్రతలను నాత్మశోధనలను వినుచు
జగతి సుఖపు టాశలేక జాగృతివయి నడిచిపొమ్ము,
మంచిపనుల నాచరించు మధురవ్రతము స్వీకరింపు,
సర్వలయుడు దయగొని నిను సర్వమందుఁ గలిపివేయు,

పూవువోలె నవ్వరాద!

పూవువోలె నవ్వరాద పులకరించి పోవరాద
చిగురువోలె [illegible] చింతలన్ని బాపరాద

పూవుల చిగురులను దెచ్చి పూజలెన్నొ జేసితి నీకు
తెమ్మ తెన్నొ [illegible] రేయిబవలు కొలిచితినిను
పెదవి కదిపి నా [illegible] సన్నిధులను జిలుకవేల?
నవ్వు నవ్వి [illegible] పువ్వుల [illegible] చిమ్మవేల?

పగటి కలువపుష్పమ్ము వోలె [illegible] మేల? [illegible]
నేలజూచు [illegible]వోలె నేలజూపు టేలస్వామి?
నవ్వు నవ్వి [illegible] జిలుకరాద
[illegible] మాధురాద?

తిరుగు సంధ్య రేఖలవలె ఉల్లసితస్మ మనకరేల
[illegible] వెలుగరాద
[illegible] మాలమువలె మురిసిపోదు
నీదు [illegible] సొగసు [illegible] వింతూకనుక దోచుచుందు

పికముల పాలధారవలె ప్రియవచనము లాడరాద?
[illegible] ధారవోలె పరిహాసితము లాడరాద?
[illegible] నీదు [illegible] కాంతి సొబగుజూపు
దివ్య చక్షువులతో నిప్పు దీప్తిమీర దోచుచుందు

[illegible] దూరముగను [illegible] దిరిగెదవటు
[illegible] పట్టమూడు [illegible] గొల్లభామ రీతి
నాట్యవేదికెక్కి భరతనాట్యరీతి జూపలేదా?
[illegible] వేల? [illegible] దీర్పరాద?

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. శ్రీ, శే. పగిడిమర్తి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపముననుగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీథిలో నివసించుచు, పౌరోహితవృత్తిచే జీవించిరి,

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికారు. కాని భారత భాగవత రామాయణాది బహు గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. త్రీం పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్ర ప్రేమతో వారు పెంచి పెద్దచేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తిగేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గావించిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని. వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని,

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును,

విధేయుడు,

ప్రచురణ కర్త.

[illegible] ప్రే[illegible] సు[illegible]?

[illegible] ప్రే[illegible] [illegible] [illegible] సదినను?
వి[illegible] చేయు[illegible] [illegible] [illegible] గదచెసి

[illegible]
[illegible] నొం[illegible] నొంచె [illegible] సగవుల
[illegible] నొం[illegible] [illegible]
చి[illegible]నొంద [illegible] [illegible]

సరిగ సాగ [illegible] [illegible] [illegible] కొ[illegible]
అలలతో [illegible] వేసి [illegible] [illegible] తేని
నా [illegible] [illegible] వేసి? [illegible] [illegible] చేమి?
నాదు [illegible] నా [illegible] గను [illegible] గాద?

తిప్పికొమ్మ[illegible] ము[illegible] దీ[illegible] కొ[illegible] [illegible] కొనును?
తసి [illegible] సా[illegible] [illegible] కొట్టి దీ రెనసుచు
ఏయు [illegible] [illegible] యొ [illegible] [illegible] లివియొ
నా[illegible] కొ[illegible] దీ [illegible] [illegible] [illegible] వి

కలలనేల [illegible] [illegible] [illegible] దే పెం[illegible] విటు?
ఈయు[illegible] [illegible] [illegible] సు[illegible] [illegible] పటల యిటుల
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] వీ[illegible] యుంటి
కినులు [illegible] [illegible] [illegible] [illegible] దీర్ఘ దా[illegible] రావ!

ప్రియసఖి[illegible] గు నన్ను నిటుల ప్రేతము[illegible] చే యదగున
వేల పరిషముల విటు నను పేధపేయబోటు కలది
అరిగి[illegible] ల లరగిపోతి [illegible] సలు తూపు మారిపోతి
విరహామునగ విట్టిద ప్రతు! కిరుణజూడు మింకనైన

వి. య

కలకాలము నుండి ఋషులు

కలకాలమునుండి ఋషులు కనగలేని నీదురూపు,
అల్పబుద్ధినైన నేను వలసి యెటుల జూతు స్వామి?

వసుధయంత గానబడెడు వస్తుజాల మంతగూడ
అణువుల సమ్మేళనమట, యణువులు పరమాణువులట,
పరమమైన యణువునందు పరవిదీప్తియుండు నంట
అణువుజూడ జాలను పరమణువు నెటుల గనుగొనెదను?

నభమునంటు గిరులపైని నదులపుణ్య సలిలమందు
నల్లరాతి శిలలయందు పాలరాతి ప్రసభలయందు
నీ విరూప విమలఛాయ నిర్మలముగ నిలుచునంట
కోరియుల్లి కదలలేను కొండకోన లెటుల బోదు?

కాళిపించు వ్యోమమందు గానబడెడు ఇనుడుగాక
కోటిసూర్య కాంతిగూడి కోటిసూర్యులుందు రంట
కోటిసూర్య మహసుల మతి కోరి దీప్తి నిత్తువంట
దీపమునకు జూడజాల, దివ్యమహసు లెటుల జూతు?

భక్తి నిలిపి సత్యమందు రక్తికెందు యోగులందు
యజ్ఞయాగ శీలములందు యాజ్ఞికజన ధ్యానమందు
తపములందు జ్ఞానులందు తత్త్వమందు నుండునంట
యజ్ఞయాగ తపము లెచట, అయ్యో, అయ్యో, యెచటనేను,

అల్పులందు నల్పప్రభవు, బలులయందు బలుడనేను,
మనసునిల్పి విన్నపేరు మర్మమెఱుగు యుక్తిలేదు,
దివిభువిని నిండియున్న దివ్యప్రభల వెదుకజాల
పక్షపాత దృష్టిలేని భవబంధము దొలగజేయి,

నిట [illegible] గౌప [illegible] నీ తలపులు

[illegible] నిజముగాదు [illegible]
[illegible] నిజమును దెలియగ [illegible]

[illegible] పుంటినా [illegible]
[illegible] కాంతిబొందు [illegible]
[illegible] నీ [illegible] తలపు [illegible]
[illegible] మనసు [illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible] యెట్లు [illegible]

[illegible]
[illegible]
[illegible] కొంతగను [illegible]
[illegible]

[illegible] నే [illegible]
[illegible] దలతు [illegible]
[illegible] వాడి [illegible]
[illegible] నిటులంటివి

[illegible] గూడ [illegible] నగుచుంటి
[illegible] నిలిపినను [illegible]
[illegible] మగడు [illegible] సుమముల [illegible]
[illegible] అందుకొనుము [illegible]

విజయ

ఎంతదూర మీ పయనము ?

ఎంతదూర మీపయనము, ఎంతకాల మీ ప్రణయము,
వెలిగి హృద్ర కోకములతో జలధినీదు లెన్నినాళ్లు,

పూవుపూచి రేకవిరిసి పులకరించు నాదుమదిని
తావిరూపు నన్ను జేరి తనువు పరిమళింతు వేల,
క్షణము నిలిచి తనులుకలిపి కలగి వేగ జనెదవేల,
తాపమునను వాడిరాలి తనువు ధూళి గలుపుచుందు।

నింగినీలి మేఘమువలె నిలిచి తిరుగు నాద్రితటున
హృదయవీధి మెఱపు మెఱసి సదయహృదయ దర్శనవిలా
సము దెలిపి జూచునరికి తనుమరుగయి దాగెదవెటో
కంటినీటి కోకములను గరిగి భూమి దడుపుచుందు

సురమిదూపుదాల్చి నేను పులకరించి జూచునరికి
నీలమేఘ శ్యామురవలె నింగి నాట్యమాడెదుగద
చాపుజేరి సేదదీర్చి దయనుగలవ వెందుచేత,
మాతమంత వలపుతేని సుగధిప్రణయ మెందుంచితి,

వనముదాటి గిరులుదాటి శూన్యమునకు బోవు నాదు
నీలరూపు దాల్చినన్ను వీడవెందుచేత స్వామి,
తారికాచి యెద్దునిలిచి దయమదంత వెరచులకిటు,
ఎందుకీయుం వెంతదూర మీ పయనము నేను నీవు,

తప్పు నేను తెలిసికొంటి తగువులేదు నీకు నాకు
నీవు వేఱు నేను వేఱు అనుకొనుటయె నాదు తప్పు
అగ్నియందు నున్న నిన్ను నారుబయట జూడదగున,
వాయువందు నున్న నిన్ను కంటితోడ జూడదగున,
చేతులెత్తి మ్రొక్కుచుంటి, స్వీకరింపు కరముతోడ।

కంటశోక ధారలేల!

కంటిశోక ధారలేల? కరుణాకరా శాపమేల?
నేడుగాక రేపటిచ్చు నీరసించుటేల ప్రభూ?

యుగయుగముల బంధనమిది జగయమి ప్రభు దేల దలచు
అటువంటి మనసు మనసు గలదా? అందువలనే జేయుము రాదా?
ఏల నలిగి నీవు ఏడ్చెదవో? ఆది సరిగను దెలిసికొనవు
కంటి నీరు నాటుక కరుణ గలుగు నను బెందక ప్రభు

ఏమి తప్పు జేసినావో, యెటుల నీవు దిరిగినావో
అందు కలుగు మోము త్రిప్పి చెందక బెంగ నీవు విభుడు
తప్పు దిద్దు కొనక నీవు తగువు జేయదగునె యిటుల?
తప్పు దిద్దుకొనుము ముందు తదుపరి హృదయశోక మెయుడు

ఎవరికి జీవు లెన్ని గలవు, ఎంతమంది జనులు లేరు?
వారలెల్ల ప్రభు సఖులై స్వామివారి భర్త, హర్త
వారలెల్ల నీవలె దిగాలు పడగలు బెంగ జూడలేవ?
ఎందుకింత యిరకటములు? పతి సతివ ప్రభువు నీవు?

కంటిధారలాగును మాను కరుణ గలుగు ప్రభుకు నిజము
నిశ్చలమగు భక్తితోడ నిలుపు మనసు ప్రభుని దలచి
వేదనలను శోకములను వలపించుటలన్ని మాను
నిర్మలమగు కొలనులోని నీరజమువలె కాంతి తొడుగు

మలిన భ్రమలను విడుము, మాధురిమలు తొలకరింప
బొట్టు దిద్దుకొనుము నుదుట చెట్టువోలె పచ్చ నగుము
ఈ విరాగ పరిహాసములతో నిటుల ప్రభుని చేరలేవు
కామమును త్యజించి నిలుపు కంటిముందు నిలుచు విభుడు

ఒక్క శపథ మూనితి నిదె

ఒక్క శపథ మూనితి నిదె ఒక్క వ్రతము పట్టితినిదె
నిన్ను జూచు నంతవఱకు క్షణము శాంతి నొందననుచు

అలలవోలె హోరులెత్తి అహరహము నినుదలచుచు
శీతకాల మేఘమువలె శ్రమముగను బరువులెత్తి
ఆ దిశలను నీదిశలను అంతట నిను వెదకుచుంటి
నీ కొఱకయి యీ యిడుములు నీ కొఱకయి యీ సొగయుట

ఆపరకను ఈ పరకను అరనిముసము శాంతిలేక
నిదినిరామములను ఎఱిగి నిసువులేక చింతనలతొ
పిచ్చుకెటుల గూడుకొఱకు ప్రిదిలి బాధనొందినటుల
నేనుగూడ నటువలె ప్రభు। నీకొఱకయి కుందుచుంటి

దూరదూర సీమలందు దుర్గమమగు కొండలందు
మధువనముల పుష్పములలొ మధువునంత ప్రోవుజేసి
తేనెతీగ యెటులగూడు తెచ్చుతేనె శాంతిలేక
అటువలె ప్రభు నీకొఱకయి అహరహము దిరుగుచుంటి

వేగుచుక్క పొడవగానె వేగలేచి వినుతిసేతు
మేలుకొలుపు పాటపాడి మిగుల నీదు భజనసేతు
స్నాన సంధ్య జపముచేత సావిత్రి స్తవముచేత
దినమునంత నీదుస్మరణ దీక్షతనయి సేయుచుందు

సజ్జనులతొ స్నేహమాయె సాధువులతొ సంగమాయె
నిదురవోవు నంతవఱకు నీ గుఱించి తలచుటాయె
చేసితి శపథమును నిన్ను జేరువఱకు నాగననుచు
నా శపథము నెగ్గజేయి నాకు శాంతి గలుగజేయి।

తీపి మాటలేల స్వామి?

తీపి మాటలేల స్వామీ తీయనైన హృదయమేల,
వాంఛ దీర్చునంత తేటల వాక్యములను బలుక నేల,

నవ్వమందు వెనుక నీదు నవ్వుమోము వెలుగు క్రింద
క్రీగంటను జూచి నన్ను క్రీడకు నను గొలిపెదవు
పరవశించి పులకరించి పరుగున నిటు తరలి రాగ
చుక్కవోలె దూరముగను చూపు కంద వెందుజేర,

అల విరిసిన సుమమును నిచ్చి యతి వినయపు వలపు దెలుప
అభయ హస్త ముద్ర జూపి యెటులె జరగునని బలికెదు
ఏది నీదు మాట నిజము యెటుల నమ్మియూరకుందు,
మాట నిలుపుకొనని నీదు మంచి తనము చేల జెపుము,

మురళి మ్రోగి నాదు మదిని మూర్ఛలేల రేపెదవిటు,
రాగ గీతి బాడి నాదు మతిని యేల తెంచెద విటు
రాసలీల నిన్ను నేడ జెప్పుము నను నీదు హృదికి
చేర్చి యాదరింపరా అని యంటి యార్ద్రనమున ఘోషవోలె

తీపిమాట లింక వినను తీయనైన మురళి వినను
ముగ్ధభువన మోహనమగు రూపు కనులము జూడ నింక
నాదు ప్రేమ దెలియ జేసి పటన సేయ శ్రేయసీవలె
మాటలేల చేయు యింక మాటలు సరి నీకు నాకు

అయిన నొక్కమాట స్వామి అరయుమింక వినతి సేత
నోట బలుక బోను గాని నాకులు తెలుప మరిని యెప్పుడు
ఓటమి నమ్ము నే బలికిన పలుకు నిజములని తలవకు
పలుక లేనినాడు నీతో పలుకునే యాగెనని దెలియుము

వేడ్కకొలుకు గోదుస్వామి

వేడ్కకొలుకు గోదుస్వామి వేడి నిన్ను నిలుచుట యిటు
పూవుతేనె పుష్పాదులను గ్రోలిన విరజాజిలివ్వ

తరులకొమ్మ కొమ్మలందు తరుణమునగు పూతలందు
పూచిన పుష్పరేకల మాధుర్యమయ్యె నా హృదయము
వేడుకతోయి గోదుస్వామి వేడి నన్ను నిలుచుట యిటు
సుందరమగు నాదు హృదయ చందనమును నీకివివ్వ

నింగినీలి యంబరమున నిలుచు వేళ తారలందు
చందమామవంటి పూర్ణ చాటుకల నా హృదయము
ఆటలాడగాదు నిన్ను నరుగు చెంచుముని నిల్చుట
పూర్ణహృదయ బింబమునిక మూర్తి జేయ నీ పదముల

ఉదయసంధ్య మసకలంచు కదలు వెలుగురేఖలందు
సుప్రభాత అరుణాల కిరికిటణము నా హృదయము
రాసక్రీడ సలుపగాదు రతులనన్ను కోర్కెగాదు
రుచియగు నా హృదయరేఖ శుభ్రమందు గలుపుటకయి

నింగిపుడమి కలిసిన క్షితిజ సంగమమున సుందరివలె
అందమైన వనరేఖా సుందరిముల నా హృదయము
ఆశలేమి దీర్చుకొనగ నరసిగాదు నిను నిలుచుట
అందములను నాదు నీదు సుందరమున గలుపుటకయి

ఈ విరహము వేదనముల విటుల నిన్ను నే నిలుచుట
మత్తుకొలుకు గాదుస్వామి మరులుకొంది గాదుస్వామి
కోర్కెకొలుట గాదు లేక కోర్కెదీర్పమనియు గాదు
కొనను మిగులటుంట నాదు కోర్కెలన్ని త్రుంపమనుచు

నీదు తప్పు లెంచవేమి ?

నీదుతప్పు లెంచవేమి? నీ నడతల మార్చుకొనవు
ప్రభుని తప్పులెంచుటేల? విభునినింద జేయుటేల ?

నిశ్చలముగ మనసునిలిపి నిండుప్రేమ నిలిపినావ?
నిర్మలముగ మదినిదలచి నీదుస్వామి దలచినావ ?
నోటస్వామి యని పలికెదు నెటకో మనసు నంపుచుందు
ఇదియభక్తి? కాదు కాదు - నీది చపలము వికృతమగును

లోకచింత నాదిలితినని లోలత పలికెదవు నెపుడు
కోర్కెలవలు పెనుగులాట కూర్కి నిలుపదాక్క క్షణము
క్షణము మౌనమూనవుకద మనసులోని కదలికలను
కోర్కెలెన్నొ కోరికోరి కొండలెన్నొ యెక్కెదవిల

ఎంతమంది మానవులతో నెంతచిత్ర స్నేహమిలను
మాటలెన్నొ పలికెదవిల మధువులెన్నొ నొలుకుచుందు
పరులమనసు నొచ్చునటుల పరుషపదము లెన్నొపలికి
కంటనీరు గార్చునటుల గాలిచిచ్చు పెట్టెదవిల

చీమచిట్టుకుమని గతుచిన చిరిపివేయు వెందుచేత ?
పాముజూచి వెలవునంది పారిపోదు వెందుచేత?
పక్షిపైకి ప్రాణకుండ పరగ మంచె నెక్కితివిల
అన్నియాశలుంచుకొనుచు విభునిజేర గోరదగున ?

అపునుస్వామి నాదెతప్పు ఆత్మపలుకుమాట నిజము
నిశ్చలముగ నిన్నుదలచి నియమమైన గొలువలేదు
కోరికలతో యాచనలతో కుందుచుంటిలోకమందు
నిందలాడ తప్పునాదె నిలిచితినిదె శిక్ష నిమ్ము

ఏ భగవంతు చేతిచలువో!

ఏ భగవంతు చేతి చలువో, యే పరముని దీవి చూపో,
ఈ జన్మమున నాదు కోర్కె యీ విధముగ సఫలమాయె.

దినము దినము నీలమాయె కనులయందు కాంతి హెచ్చె
మదిని గలుగు చిక్కులింక మాసి క్రొత్త దనము వచ్చె.
గత దినముల నాటి యనుభవము గాసరావు ఎటు జరిగెనో,
పూర్వ వాసన లెడసి నేను పులకరింతు నెందుల కిటు?

నాది యనెడి భావములిక వాడిపోయె నాదుమదిని
'నాదు కాదు' అనెడి నూతన నవ్య పథము దొరికె నాకు.
చిదిమిన దీపమువలె భక్తి కాంతి గోచరించె
ఇట్టి త్యాగ సన్నాహము ఎట్టి దివ్యదూత చలువో,

నిత్య రహిత సుఖమునందు నివసించి బహు విధముల
భక్తి యనెడి పవిత్ర నవ్య పథము నేడు కానిపించె.
స్వచ్ఛ విమల గంగవోలె స్వచ్ఛమైన బలము దొరికె
భక్తి యనెడి మధురరసము శక్తిమీర నిచ్చిరెవరో?

కోర్కెలన్ని కొసలు తెగెను క్రోధమింక దూరమేగె
శ్రీ పదముల నాదు మనసు పొందులాడె సుందరముగ.
ఇంద్రనీలమణులవలెను చంద్రకాంతి సోనలవలె
పాలమీది మీగడవలె భక్తి చిక్కబడె నేడు.

విమలమైన నాదు మదిని వింత స్పందనలు గలుగును
జగతి పైని జగతి కీర్తి జాగృతులలో రక్తి లేదు.
పరమ పురుష! నీదు భక్తి సగమబ్బింది దప్పితి స్పృహ,
చిత్తమందు శరణ దలచి శ్రీ పదముల చేర్చుకొనుము.

వరము లడిగి వ్యధనుజేయు

వరములడిగి వ్యధనుజేయ, వాంఛలడిగి త్రుంగదీయ,
విడువకుండ నన్ను ధరను నీటలాడిజేసి గలుపు.

అంబరమున తారవోలె నలరుకోర్కె లేదు స్వామి,
చుక్కలందు చంద్రునివలె జొక్క నాకు శక్తి లేదు,
దివ్యకిరణ మండలమున దీప్తినవగ శక్తి లేదు,
నన్నుధరణి జన్మనీక నాదు త్రోవ మాపివేయి.

వరము లిత్తు వేమొ నీవు వరముల మఱి నేమగుదును,
మత్తునగుదు మత్సరమున మదముజెంది వ్యవహరింతు,
కన్నుమిన్ను గానకుండ కఠినమనసు నయ్యెదనిక,
మొదటికొత్తు భ్రష్టుడనయి మోముత్రాల జనులునవ్వ,

లోకనాథ, తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంటి సుఖములంటి కూర్మిమోద మందలేదె
నేను సుఖము లందగలనె నీవరముల తీవసంధి?
వరములేల విశ్వభర్త, వచనమిమ్ము కరుణజూప

కమట వినుట కాదు స్వామి, గలిగినమది యనుభవములు
పొందుచుంటి కావున నిటు కోరుచుంటి యెదురునిలిచి
వరములొద్దు, కోర్కెలొద్దు వరుసలెన్ని కలువబోకు
నీవెనాకు వరసనావి నీవెనాకు దిక్కుమొక్క

వాళనుడవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు నీతు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంట
పంచభూతములను గలువు వరగ నాకు జన్మనీకు
నాదునాత్మ వినుల సుమము నవవిధులుగ స్వీకరింపు

తెలుపన దిక యేమి లేదు !

తెలుపన దిక యేమిలేదు తేటబఱచి విన్నవింప
వివరముగను నాదు కథను విశదముగను దెలిపితి కద

లోకమందు నెవరులేరు। లోకు లెవరు నాకు గారు
ఆత్మజనుడు నీవె నాకు నంచు దోసిలొగ్గితినిటు
కథను దెలిపి చిత్తి వఱకు కరుణ గలుగ గావ మంటి
పుష్ప దళము చేర్చి పేర్చి పూలమాల గట్టినటుల

నీదు నామ స్మరణ దప్ప లేదొక పని వేఱు నాకు
నీదు కరుణ నోటు వఱకు నిరతము విదె నా పనియని
ఇంత నెటుల విశద పఱతు, ఇది పలుకనె దెలుపలేద?
తనర పూస పూస గ్రుచ్చి దారమునకు జేర్చినటుల।

నీయనంత గుణగణముల నిత్యము నిటు బాడెదనని
నిమిష తేరునంత వఱకు నిదురబోవ నమచు నీకు
ఎన్నిమార్లు వినతి జేసి వినయ మొప్ప దెలిపితి గద।
పాపనోరిని జేర్చి తల్లి పలుకు పాట నేర్పినటుల।

పాతపాట పాడ జాల। పాత పలుకు పలుక జాల।
పాత కథల దెలుప జాల పరసతింప నీవు నేమ।
నా మనసున యేమిగలదొ నియము మీర దెలిపి తెపురా।
చెప్పి జెప్పి విసుపుబుట్టె చెవిటివాడ వేమొ స్వామి।

మఱల దెలుపుచుంటి స్వామి। మదిని గలుగు వాంఛ యేమొ
ఇంద్ర పదవి సుఖము లొద్దు చంద్రకాంతి సుత్తు లొద్దు।
మఱల నుఱల జన్మ నీకు మఱల మఱల వ్యధల నీటు
అసలు నేను లేక నీలొ నంతరింతజేయు స్వామి।

ఏ స్థలమున నీవుగలవొ!

ఏ స్థలమున నీవు గలవొ యాస్థలమున నేనుదేగ
నీదు నామములను బలచి నీపదముల సేవఁజేతు

నీలి మేఘములను నీవు నిలిచియుంట జూచి నేను
వనమయూరినయి నటనను నొనరసేయు చుంటినౌర
నాదురూపు, నృత్యగీతి నాట్యరీతి నచ్చెనుగద
నాదుభక్తి నీకు దెలియ నచ్చెనటుల యుంటిని ప్రభు

సుమముల మధుపగణము సూక్ష్మముగను నుండజూచి
భ్రమరమునయి తూలి భక్తి భావగీతి బాడుచుంటి
నాదుభక్తి గీతినచ్చి నవపులకలు గలిగెన మది?
పులకరింపు గలిగినదని యీ పుదెలుపు చున్నది పద

మధువసంత ఋతువునందు మదమదవయి యుంటజూచి
కోయిలనయి మధువనమున కుహూకుహూయని కూయుచుంటి
నాకుహూ కుహూ స్వరములందు నవరసములు విరిసెనప్రభు
వినవకేమి, నవచిగురుల విందు నివ్వ కలురంపగ

నేను నీకు సేవకుడను, నీవు నాదు స్వామివయ్య
అగ్నిహోత్రమునకు దర్భ యాజ్యములను ద్రోణిజేతు
మోత బరువులన్ని నేను మోసిసేవ జేసెదనిక
ఉండమన్న చోట నుండి యాగములు జేయుచుందు

ఓంకారము స్వామి నీవు ఒక్కనాడు వేరయితిని
నీపదరజఃకణము నేను నీయఖండ తేజనేను
నిను విడుచుట సంభవించె నేనెఱుగను శాపమేమొ
నిన్నె కలిసిపోవుట యిక నిజము నాదు లక్ష్యము ప్రభు.

విజయ మంగళమును గూర్చు!

విజయ మంగళమును గూర్చు విశ్వ జనుల కందరికిని
ఉన్నత పథములను నడుచు మాహా గలుగ జేయు స్వామి

నిర్మల స్వచ్ఛ శ్రీ కరమగు నమల పూర్ణ హృదయమిచ్చి
జ్ఞాన పథము నందు నడుచు జాగృతులను గలుగజేయు
లేమి హింస పీడ లెల్ల లేశమైన మిగులకుండ
నీవు దిద్దుబాటు మాకు నిత్య సుఖము గలుగజేయు

ఉత్తమ మగు లక్ష్యములను ఉన్నతాశయముల నంద
విడువని దృఢ దీక్ష గలిగి మెలయునటుల దీవెనిమ్ము
శూన్య హీన భేదభావ ముడుల నుండి దరిని జేర్చి
పూర్ణ మానవులుగ మమ్ము పొసగజేయు పూర్ణపురుష

మనుజకోటి కంతటికిని మానసిక కాంతి సుఖము నిచ్చి
జీవన శివ పథములందు జీవితమును నడుపు నటుల
అసూయ తత్త్వ దుష్టతత్త్వ మంతరింప నీవు దమిని
స్వర్గసీమ జేయు మిలను సర్వజనులు సంతసింప

సత్యము శివ సుందరములు సర్వ సృష్టి నిలుచు నటుల
నిత్య సత్య సుధా మేము నిర్మలముగ దెలియు నటుల
అజ్ఞాన మహా ము దొలగి యంధతమస మపహరించి
పావన మగు మార్గములను పథము జేర దారి చూపు

నీదు బిడ్డలము ప్రియులము నిర్మల మగు వేడికోలు
నీయనంత దివ్యశక్తి నిజము దెలియ కరుణ జూపు
భువిని దివిగ జేసి మమ్ము పూర్ణ మానవులుగ దిద్దు
విజయ మంగళమును గూర్చు విశ్వజనులు మోదమంద